రామా

ఆంధ్ర వ్యాకరణము

నాల్గవ పారము

(1949 నూతన విద్యా పద్ధతిని అనుసరించి)

రచయితలు:

శ్రీ కొల్లి అనంత పద్మనాభశాస్త్రి,

శ్రీ దే. విశ్వేశ్వరశర్మగార్లు

సీనియరు తెలుగుపండితులు, బోర్డుహైస్కూలు, అమలాపురము.

ప్రచురణలు:

రామా అండ్ కో.,

విద్యావిషయిక ప్రచారకులు,

హెడ్డాఫీసు : : ఏలూరు.

బ్రాంచీలు:-గుంటూరు, రాజమండ్రి, భీమవరము, విజయనగరము.

[హక్కులు మాయధీనము] [వెల 0-12-0

7102

విజ్ఞప్తి

మదరాసు ప్రభుత్వమువారు 1949 వ సంవత్సరము నందు ప్రకటించిన వ్యాకరణ పాఠ్యప్రణాళిక తుదినిర్ణయము ననుసరించి నాల్గవ 'ఫారము' విద్యార్థుల యభిరుచి కనుగుణముగ లక్ష్యలక్షణపద్ధతి (Inductive method) నవలంబించి యీ ఆంధ్ర వ్యాకరణములను రచించితిమి.

ఇందు భాగములన్నిటిని ప్రశ్నములును, అభ్యాసములును విపులముగ నున్నవి. ఆ విషయములందు సక్రమముగ పరిశ్రమచేసిన విద్యార్థికి వ్యాకరణాభిలాష యభివృద్ధియై భాషాపటిమ యలవడునని మాయభిప్రాయము.

ప్రభుత్వమువారి సాధారణ ప్రత్యేక పాఠ్యప్రణాళికలు (General & Special courses) దృష్టిపథమున నిడికొని యుభయపద్ధతులందును నుపయోగించుట కీ వ్యాకరణములు వ్రాయబడినవి. సామాన్యవిషయములు, సాధారణ విద్యార్థులకును విశేషవిషయములు ప్రత్యేకవిద్యార్థులకును నుపయోగించుట కనువుగ నుండును.

మాచిరకాలానుభవము నూతనముగాగొని రచింపబడిన యీ వ్యాకరణములు విద్యాలోకమున కుపకరించునని విద్యాధికారులును, పండితపరిషత్తులును మాయుద్యమమును ప్రోత్సహింతురనియు విశ్వసించుచున్నాము.

స్థానికోన్నత పాఠశాల,
అమలాపురము,
1-11-49

20/12

విధేయులు,
గ్రంథకర్తలు

విషయసూచిక

1. వర్ణసమామ్నాయము-వర్ణవిభాగము ... 1
2. వర్ణోత్పత్తిస్థానములు-వర్ణవిభాగములు ... 7
3. దుీతప్రకృతికములు-కళలు ... 13
4. అనుస్వారము ... 20
5. పదవిభేదములు-తత్సను తద్భవదేశ్యాన్యదేశ్యములు 25
6. నామములు-విభక్త్యంత రూపములు ... 37
7. సర్వనామములు-విభక్త్యంతరూపములు ... 45
8. ఔపవిభక్తిక పదములు ... 50
9. కారకములు ... 54
10 కారకములు ... 60
11. క్రియలు - విభక్తిరూపములు ... 65
12. కాలములు-తద్ధర్మక్రియలు ... 70
13. సముచ్చయములు - సింహావలోకనము ... 74
14. సమాసములు ... 78
15. బహువీహి, ద్వంద్వములు ... 84
16. సవర్ణదీర్ఘగుణ, వృద్ధిసంధులు ... 88
17. తెలుఁగు సంధులు ... 93
18. త్రిక, గసడదవాదేశ సరళాదేశసంధులు ... 100
19. కర్మధారక, కర్మార్ధక ప్రయోగములు ...

20	నామవాచకములు – క్రియలు వీని శబ్దలక్షణము	..	110
21	అలంకారములు	...	115
22	అర్థాలంకారములు–ఉపమ	...	119
23.	రూపకము – ఉత్ప్రేక్ష	...	121
24	వర్ణ – పద – దోషములు	...	123
25	వాక్యదోషములు	...	129

రా మా

ఆ ం ధ్ర వ్యా క ర ణ ము

నా ల్గ వ ఫా ర ము

1 వ పా ర ము

వర్ణసమామ్నాయము – వర్ణవిభాగము

అభిప్రాయములఁ దెలియఁజేయుటకు వ్యక్తులొనర్చు శబ్దమ భాషయనఁబడును జంతుజాలమంతయు తమతమకుఁ తోచినశబ్దములు చేయుచునే యున్నవి మానవులును నట్లే తమతమ ప్రదేశముల కనుగుణమగు శబ్దములనుచ్చరించుచు నభిప్రాయముల బరస్పరము తెలిసికొనుచున్నారు.

ఆంధ్రదేశమందలి ప్రజలు పలుకుశబ్దములు ప్రత్యేక స్వభావముగలిగి యవి యాంధ్రభాషయనఁబడును.

భావము వాక్యరూపముగానే యుండుననియు వాక్యము పదముల కూర్పువలన నేర్పడుననియు మీరు చదివి యున్నారు మాటలును నక్షరముల కలయికచే నేర్పడినవని యెఱుంగుదురు.

ఇవి చదువుడు

1. అ ఇ ఉ, ఎ ఒ

2 క, కె, జీ, పో, రా

పై వస్నియు నక్షరములేకదా మొదటివరుసకును రెండవ వరుసకను భేదము గమనింపుము

మొదటి వరుసలోని యక్షరములు తమయంత నిలచిన యొంటికి యక్షరములు వీని కితర సాహాయ్యమక్కర లేదు.

రెండవ వరుసలోని యక్షరములు రెండక్షరముల కలయిక యని సులభముగా దెలిసికొనవచ్చును.

క=క్ + అ; కె=క్ + ఎ

జీ=జ్ + ఈ, పో=ప్ + ఓ, రా=ర్ + అ.

ఈ రెండవ వరుస యక్షరములతో వలసినవి మొదటి వరుసవంటివేయని తెలిసికొనుము మొదటివరుసవి లేకుండ రెండవవరుస వానిని బలుకుట కష్టము మొదటివి ప్రాణములవంటివి. రెండవవి ప్రాణులువంటివి.

సూ : అక్షరములు రెండువిధములు

1 ప్రాణములు

2, ప్రాణులు

గమనిక —ఇందు 1 ప్రాణములకు 'అచ్చులు స్వరములు అను పేర్లు కలవు

2 పాఠములకు 'హల్లులు 'వ్యంజనములు' అని పేర్లు గలవు

మొదటివానికి నచ్చులనియు రెండవవానికి హల్లులనియు దఱిమ వ్యవహారము.

ఇవి చదువుము

అ	ఆ		ఇందు మొదటి వరుస యక్షరములు హ్రస్వముగా నుండుటయు, రెండవవరుసవి దీర్ఘముగానుండుటయు గమనింపుము
ఇ	ఈ		
ఉ	ఊ		
ఋ	ౠ		
ఌ	ౡ		
ఎ	ఏ	ఐ	
ఒ	ఓ	ఔ	
1	7	7	2=16

సూ ఆంధ్రభాషయం దచ్చులు పదునాఱు అందు హ్రస్వములు సప్త దీర్ఘములు తొమ్మిది

గమనిక.— ఏ ఓ'లకు వక్రములనియు, ఐ ఔలకు వక్రతమములనియుఁ బేర్లు కలవు

ఇవి చదువుము :

1. క ఖ గ ఘు ఙ = 5
2. చ చ ఛ జ జ ఝు ఞ = 7
3. ట ఠ డ ఢ ణ = 5

4.	త	థ	ద	ధ	న	= 5
5.	ప	ఫ	బ	భ	మ	= 5
	య	ర	ఱ	ల	ళ	వ = 6
	శ	ష	స	హ		= 4
						37

పై వన్నియు బ్రాణములు లేక హల్లులు అని తెలిసి కొనుఁడు ఇవియన్నియు అ' కారమను నచ్చుతోఁ గలిసి యున్నవని గ్రహింపుఁడు పలుకుఁబడి సౌకర్యమునకై హల్లుల నచ్చులతోఁ గలిపి వ్రాయవలసియున్నది
సూ హల్లులు ముప్పదియేఁడు

'ం' 'ఁ' 'ః' ఈ మూ టిని జూడుము వీనిని బలుక లేము అం, అఁ, అః వీనిని జమువఁగలవ. కం, కఁ, కః ఇట్లు హల్లులపై నివి కనిపించినను హల్లులయొదనుండు నచ్చుల తరువాతనే యివియున్నవి ఇవి యచ్చుల ననుసరించి యుండునుగనుక నే వీనికి 'అనుస్వారములు' అని పేరు మొదటిది యనుస్వారము రెండవది అర్ధానుసారము మూడవది మాత్రము విడచిపెట్టఁబడినట్లు పలుకబడును గనుక 'విసర్జనీయము' అనఁబడును ఇవిహల్లులవలె నచ్చులపై నాధారపడియున్నవి కాని హల్లులపై నచ్చులు చేరునట్లు వీనిపై నచ్చులు చేరక వేఱుగానిల్చి యచ్చుగుణము కలిగి యున్నవి కాఁబట్టి ఇవి యుభయాక్షరములు.

సూ : ఉభయాక్షరములు మూఁడు.

అచ్చులు 16
హల్లులు 37
ఉభయాక్షరములు 3

సూ : ఆంధ్రమున నక్షరము లేబదియారు.

విద్యార్థులారా! హిందూదేశములోని భాషలన్నియు సంస్కృతభాషపై నాధారపడియున్నవి అని సంస్కృత జన్యము లనియే మన పూర్వవైయాకరుణు లభిప్రాయపడిరి. కాబట్టి సంస్కృతాక్షరములం గూర్చి తెలిసికొనవలసి యున్నది.

సూ : సంస్కృతమున వర్ణము లేబది.

గమనిక:-సంస్కృతమునందలి వర్ణములన్నియు నాంధ్రమున నున్నవి. అంతేకాక సంస్కృతములోలేని ఎ, ఒ, చ్ఛ, జ్ఝ, ఱ, (అ)ఁ అను నాఱును నధికముగా నున్నవి.

సంస్కృత పదములులేని తెలుఁగు భాషకు నచ్చు తెలుఁగని పేరు. అచ్చుదెనుగున నక్షరములుముప్పదియేడు.

అచ్చులు. అ ఆ
ఇ ఈ
ఉ ఊ
ఎ ఏ ఐ
ఒ ఓ ఔ

} అచ్చుదెనుగున నచ్చులు 12

హల్లులు క గ చ చ ఙ ఙ—6
ట డ ణ త ద న—6
ప బ మ —3
య ర ఱ ల ళ వ—6 23
స హ 2
ఉభయాక్షరములు (అ)ం, (అ)ఁ = 2
37

సంస్కృతపదములు జేరుటవలన నచ్చఁదెనుఁగునకుఁ జేరిన యక్షరములు గమనింపుము

అవి అచ్చులు = ఋ ౠ ఌ ౡ 4
హల్లులు ఖఘఝ ఛఠఢ ఞ ఢ ధ, ఫ భ శ ష = 14
ఉభయాక్షరములు (అ) ః = 1
19

అచ్చుదెనుఁగు నక్షరములును సంస్కృతమువలన నధికముగఁ జేరినయక్షరములును గలిసి యాంధ్రభాషకు (37 + 19) 56 అక్షరములగుచున్నవి

అభ్యాసము :

1 అచ్చఁదెనుగున కక్షరములెన్ని ?

2 సంస్కృతమువలనఁ దెలుగున కధికముగాఁ జేరిన యక్షరములేవి ?

4 వ ఫా ర ము

3 సంస్కృతములోలేని తెలుఁగక్షరములేవి?
4 ఉభయాక్షరములనఁగానేమి? అవియేవి?
5 అచ్చులకు హల్లులకుగల పర్యాయపదములేవి?
6 వక్రములను వక్రతమములను వ్రాయుము

2 వ పా ర ము

వర్ణోత్పత్తిస్థానములు—వర్ణవిభాగములు

మనము మాట్లాఁడునపుడు వాయువును నోటిమూల మున బయటికి వదలుచున్నాము అదివచ్చునప్పుడు మన నోరు తెరుపఁబడి కదలుచున్నది నాలుక యనేకవిధమ్ములఁ నోటిలోనిభాగములకు తగులుచు విడివడుచునుండును అప్పుడీవాయువుచేయుశబ్దములే మనము పలుకునక్షరములు ఇవి యేస్థానమునుండి పుట్టుచున్నవో యీదిగువ పట్టికను బట్టి తెలిసికొనవచ్చును

	అచ్చులు	స్పర్శములు	అంతస్థములు	ఊష్మములు
కంఠమునం దుఁబుట్టును (కంఠ్యములు)	అ ఆ	కఖగఘఙ	హ	‘ః’
దౌడలలో పుట్టును (తాలవ్యములు)	ఇ ఈ	చఛజఝఞ	య	శ

	అచ్చులు	స్పర్శములు	అంతస్థము	
నోటిలో పై భాగమున బుట్టును (మూర్ధన్యములు)	ఋు, ౠు,	టఠడఢణ	ర, ళ, ఱ	ష
దంతముల యొద్దబుట్టును (దంత్యములు)	ఌు, ౡు,	తథదధనచ,ఙ; 'ఁ'	ల	స
పెదవులద్దయొ బుట్టును (ఓష్ఠ్యములు)	ఉ, ఊ.	పఫబభమ	ం	
కంఠమునందు నుదాడయందు నబుట్టును కంఠతాలువ్యములు)	ఎ, ఏ, ఐ			
కంఠమునందు నుఓష్ఠ్యమునం దు బుట్టును (కంఠోష్ఠ్యములు)	ఒ, ఓ, ఔ.			
దంతమునందు నుఓష్ఠ్యమునం దును బుట్టును				

మొత్త మేబదియారక్షరముల స్థానముల జాగ్రత్తగ ఒలుకుచు నాయాస్థానమును సరిఁజూచికొనుము.

అచ్చులన్నియు నోరు తెరువబడి నాలుకకొద్దిగా కదలుచు పలుకఁబడును గాన వానికి 'వివృతములు' అనిపేరు

హల్లులస్థానములను నింకను సూక్ష్మముగ విభజింప వీలగును జూడుడు

క ఖ గ ఘ ఙ క వర్గము

చ ఛ జ ఝ ఞ చ వర్గము

ట ఠ డ ఢ ణ ట వర్గము

త థ ద ధ న త వర్గము

ప ఫ బ భ మ ప వర్గము

ఈ యిరువదియేడ (27) తీరములును నోటిలోని భాగలను నాలుక స్పృశించి విడువడును కాఁబట్టి యివి 'స్పర్శములు' అనఁబడును

శ ష స హ

ఇవి పలుకఁబడునప్పుడు నాలుకతగులదు గాలియుబ్బి ధారాళముగ వచ్చును. కాఁబట్టి వీనికి 'ఊష్మములు'అనిపేరు

య ర ఱ ల ళ వ

ఇవి స్పర్శములవలెఁ దగులవు; ఊష్మములవలె విడివడవు నాలుకనుగిలియుఁ దగులకుండునట్లుండి గాలిమధ్య

నుండి పోవును ఇవి స్పర్శములకును ఊష్మములకును నంతస్థ ములు గనుక వీనిని అంతస్థములు' అందురు. అక్షరములు వరుసగా వ్రాయుటలోను వీనిని అస్పర్శములకును ఊష్మము లకును నడుమనే వ్రాసి వీనిని యంతస్థానామము సార్థకము చేయుదురు

ఇట్లు	స్పర్శములు	27
	అంతస్థములు	6
	ఊష్మములు	4
	మాత్రలు	37

వీని నింకొకవిధముగా విభజింతము

వర్గముల మొదటియక్షరముల జూడుము క చ ట త ప

వర్గముల మూడవయక్షరముల జూడుము గ జ డ ద బ

వీనిపలుకు బడిలో వైవిధ్యముగను (కఠినముగను) క్రిందివి సరళముగను (మృదువుగను) పలుకబడుట గమనింపుము

ఊ క చ ట త ప లు పరుషములు

ఊ . గ జ డ ద బ లు సరళములు

ఈ పరుషము లప్పుడప్పుడు సరళముగా మారుచుండును వీనిని మారునవిగా నిర్ణయించిరి మిగిలినవన్నియు మారని యక్షరములు. అనగా స్థిరములు

4 వ ఘా ర ము

ఇట్లు	పరుషములు	6
	సరళములు	6
	స్థిరములు	25
	హల్లులు.	37

స్థిరములలోని 'న' కారము పదములుచివర యనేక విధముల మారుటచే దానికి ద్యోతమని పేరుగలదు.

సూ : న కా ర ము ద్యో త ము

ప్ర శ్న లు

1 కంఠమందుఁ బుట్టు నక్షరములేవి ?

2 దంత్యోష్ఠమన నేది ? దానికిఁ బేరేల వచ్చినది ?

3 హల్లులను రెండు పద్ధతులుగా విభజింప వచ్చును. ఎట్లు ? విభజించి చూపుము.

4 ద్రుతమనఁగా నేమి ?

అభ్యాసము

ఈదిగువ యక్షరముల స్థానమును వ్రాయుము

అక్షరము	స్థానము
ఖ	
ఎ	
బ్రా	
ఐ	
శ్రీ	
చ	
శ్రీ	
వ	
జ	
జ్ఞ	
మ	
ఁ	
ం	
ర	

3 వ పాఠము

ద్రుతప్రకృతికములు — కళలు.

ఈక్రిందిపదములను జదువుము.

1 వ్రాసితిన్	1 రాముఁడు
2 చేసెదున్	2 ధనమునకై
3 రామునిచేతన్	3 నాయొక్క
4 తినన్	4 ఏల
5 వనమునన్	5 రారు
6 నాలోఁగొనున్	6 ఊరక
7 వలెన్	7 జ్ఞానముఁబట్టి
8 విద్యయున్	8 ఆహా

పైపదముల మొదటి వరుసలోఁ దుదియక్షర మేది? నకారము. నకారమునకు మఱియొక పేరేది? ద్రుతము. అవసరములేనప్పుడు కనఁబడకుండునదియని ద్రుతమను దాని కర్థము. ఇట్లు ద్రుతమంతమందుఁగల పదములన్నియు ద్రుత ప్రకృతికములు. రెండవవరుసలోఁ దుదిని నకారమున్నదా! లేదు. వీనికి నకారమెప్పుడును జేరదుగదా! ఇట్టివి కళలు.

నూ : దుకారాంతములగు పదములు ద్రుతప్రకృతికములు.

నూ : ద్రుతమంతమందులేని పదములు కళలు.

తెలుఁగుభాషలో విద్యార్థులు వీనినిజక్కగా గమ

నింపవలయును. లేనిచో నిర్దుష్టముగు భాషాజ్ఞాన మలవడదు

ఈక్రిందివానిని గమనింపుము.

	(ఏ)	(బీ)
ప్ర॥	రాముడు	రాములు, వనము—వనములు
ద్వి॥	రామునిన్ / రాము ను	గురువు—గురువులు రాములను
తృ	రామునిచేతను రామునితోన్ రామునితోడను	రాములచేతను రాములతోన్ రాములతోడను
చ॥	రామునికొఱకును రామునికై	రాములకొఱకును రాములకై
పం॥	రామునివలనను రామునికంటెను రామునిబట్టి	రాములవలనను రాములకంటెను రాములబట్టి
ష॥	రామునకును రామునికిని రామునియొక్క— రామునిలోపలను	రాములకును రాములయొక్క— రాములలోపలను
స॥	రామునియందును వనమునను	రాములయందున్ వనములోను

ఈ పై విభక్తులలో గీతల పైగల విభక్తి ప్రత్యయము లను గుర్తింపుము డు, ము, వు లు కై, పట్టి, యొక్క, వీని తుదిని దుగాగమము చేరియుండ లేదుకదా మిగిలిన వాని కన్నిటికి దుగాగమము చేరి యుండుట గమనింపుము

ఇందుఁగళలేవి? డు ము వు లు కై, పట్టి యొక్క, ఈ ప్రత్యయములుగలవి కళలు మిగిలినవన్నియు చేరినవి ద్రుతప్రకృతికములు

సూ : ప్రథమాకై పట్టి యొక్క గాక మిగిలిన విభక్తులు గలవి దుగాగమప్రకృతికములు

గమనిక:—హరి గిరి అన్న గద్ద ఇట్టిశబ్దముల ప్రథమావిభక్తి లోపించినను నివియన్నియుఁ గళలే తాను, నేను, ఈపదములుఁ ప్రథమావిభక్తులైన నివిమాత్రము దుగాగమప్రకృతికములు ఇవిగాక మిగిలినసర్వనామములుకళలు ఈక్రిందివానిని జదువుము

1 వచ్చితిని

2 వత్తును—ఇచ్చెదను

3 రాఁగలను

ఇవి యేపురుషక్రియలు? ఉత్తమపురుషక్రియలు ఏవచనములు? ఏకవచనములు

ఇట్లు క్రియలలో నుత్తమ పురుషైకవచనము లన్నియు ద్రుతప్రకృతికములు

వీనిని గమనింపుము

1 వ్రాసెను
2 వ్రాయును — మొదటిది భూతకాలక్రియ
3 వ్రాసెడును } మిగిలినవి
4 వ్రాసెదఁ. } తద్ధర్మార్థకములు

వీపురుషములు? పఠమపురుషములు, వీవచనములు?

వీక వచనములు

ఇట్లు భూత తద్ధర్మార్థక పఠమపురుషైక వచనము లన్నియు ద్రుతపకృతికములు.

సూ భూతతద్ధర్మార్థక పఠమపురుషైకవచనములు ద్రుత పకృతికములు

పైవిగాక సమాపక్రియలలో (1) అన్నిపురుషముల లోని బహువచనములు, (2) మధ్యమపురుషైకవచనము లును, (3) భవిష్యద్వర్తమాన వ్యతిరేకప్రథమ పురుషైక వచనము లును కళలని తెలిసికొనవలయును

వీనిని గమనింపుము

1 నీకు దేవుఁడు ప్రసన్నుఁడయ్యెడున్
2 చిరాయు వీయుతన్.

పైవాక్యములలోని క్రియావత్యయము లేయర్థమును దెలుపు? ఆశీర్వచనార్థమును ఆవ్రత్యయము లేవి? ఎడున్, తన్ అనునవి

ఇవికూడ ధ్రుతప్రకృతికములు

సూ . ఆశీరర్థకములయిన ఎడుతవర్ణములు ధ్రుతప్రకృతిక ములు

వీనిని గమనింపుము

1 చేయుచున్ —శతృర్థకము

2 చేయ —తుమర్థకము

3 చేయు డు —ఆనంతర్యార్థకము

4 చేసినన్ —చేదాద్యర్థకము

ఇనియెట్టిక్రియలు ? అసమాపకక్రియలు

వీనికి మఱొక పేరేమి ? లాక్షణికావ్యయములు.

అపమాపకక్రియలలో శతృర్థకము, తుమర్థకము ఆనంతర్యార్థకము చేదాద్యర్థకము ఇవియన్నియు ధ్రుత ప్రకృతికములు

సూ శత్రుతుమానంతర్య చేదాద్యర్థకములు ధ్రుతప్రకృతి కము

గమనిక —క్త్వార్థకము (చేసి) వ్యతిరేకక్త్వార్థకము (చేయక) ఇవిమాత్రము కళలని తెలిసికొనుము

ఈక్రిందివానిని జదువుము

1 యు ను.

2. పలె, పోలెన్, కైవడి, మాడ్కిన్, చెచ్చెర, దిగ్గన

ఇందు మొదటి వరుసలోని వెట్టిపదములు? సముచ్చ
యార్థకములు

రెండవవరుసలోని వేభాషాభాగములు? అవ్యయములు

ఎట్టి అవ్యయములు పరిశిపదోక్తావ్యయములు

సూ : సముచ్చయార్థకములగు యు ను అనునవివ లె ప్రభృ
తులగు నవ్యయములును ద్రుతప్రకృతికములు

గమనిక:—ఈ పరిశిపదోక్తావ్యయములలో గళలు

1 ఇంచుక కొంచెము మున్నగు కించిదర్థకము
2 బళా, బళీ, బళారే, బళిరే, బావు, బావురే,
మున్నగు పరిశంసనార్థకములు.
3 ఓహో, ఔర మజ్జారే, అమ్మకచెల్ల, మాయిరే
మున్నగు నాశ్చర్యార్థకములు
4 అయ్యో అక్కటా కట్టా కటకటా.
మున్నగు సంతాపార్థకములు.
5 ఎప్పుడు (యదార్థకము)
6 అప్పుడు (తదార్థకము)
7. ఇప్పుడు (సంప్రత్యర్థకము)
8 ఏమి, ఏల (కిమర్థకములు)
9 అ ఎ, ఏ, (ఏవార్థకములు)
10 అఁట, అంట, కద కదా (కిలార్థకములు)
11 ఊరక, మిన్నక, (తూష్ణీమర్థకములు)

12. వీల, చుమ్మ్ర, మఱి మొదలగునవి కళలని తెలిసి కొనవలెను.

మేను, పేను, చేను, ప్రాను, కన్ను మున్నగుశబ్దము లలో నకారమున్నను నవి పరిభాషా విధ క్ర్యంతము లగు టచే గళలేకాని ద్రుతప్రకృతికములు కావు.

ప్ర శ్న లు :

1. విధక్రియలలో ద్రుతప్రకృతికములేవి?

2. కళలేవి?

3. క్రియలలో నేవి ద్రుతాంతములు?

4. అసమాపక క్రియలలో ద్రుతప్రకృతికములను కళలను విభజింపుము.

5. వలె పరిభృతులఁ గొన్నిటిని దెలుపుము.

6. ఆశ్చర్యార్థకములేవి? అవి కళలా? ద్రుతాంత ములా?

అ భ్యా స ము :

ఈ క్రింది భాగములోని ద్రుతప్రకృతికములను గళ లను వివరింపుము.

1. పూర్వమొక మృగము జంబుకమును నమ్మి దాని కపట వచనములకు మోసపోయి వాయసముచేత ర్మ్రింపఁబడియె.

2. నేను నీతో సఖ్యముగోరి వచ్చితిని.

4 వ పా ర ము

అనుస్వారము

ఈపదములను విభజించి వ్రాయుము

1 కంచు

2 అరటి

1 క్ + అ + ం; చ్ + ఉ

2 అ + ర్ + ట్ + ఇ

ఇందు సున్నలను గుర్తింపుము ం, ఁ వీనికి వెనుక నే యుఱ్ఱరము లున్నవి? స్వరములు. ఇవి యెవ్వడును స్వరముల (అచ్చుల) ననుసరించియే యుండునుగావున వీనికి ననుస్వార మని పేరు సార్థకము దీనికి బిందు వనియు పేరు

ఇందు మొదటిపదములోని సున్న యెట్టిది? నిండు సున్న (పూర్ణానుస్వారము)

రెండవపదములోని యనుస్వార మెట్టిది? అఱసున్న (అర్ధానుస్వారము)

ఇట్లనుస్వారము రెండు విధములు

సూ అనుస్వారము సున్న, అదిపూర్ణానుస్వారము, అర్ధాను స్వార మనియు ద్వివిధము

ఈక్రింది పదములను జదువుము

1 పండు మంచము కంచము

2 చెందొవ కెందమ్మి

ఇందు మొదటివరుసలోని వే యనుస్వారములు ! పూర్ణానుస్వారములు ఇవి యాశబ్దములలో నెట్లువచ్చినవి ! సహజముగనే యున్నవి

ఇట్లు సహజముగనేయున్నయనుస్వారములుసిద్ధములు రెండవవరుసలోని వేయనుస్వారములు ! అవియుఁ బూర్ణానుస్వారములే ఇవి యాశబ్దములలో నెట్లువచ్చినవి ! శాస్త్రముచేత ! వానిని విభజించివ్రాయుము

చెన్ను + తోవ కెంపు + తామర

ఇట్లు పదములలో స్వతసిద్ధములుగాక వ్యాకరణము కార్యములుగా వచ్చినవి సాధ్యయలు.

సూ . పూర్ణానుసారము సిద్ధము సాధ్యము అని ద్వివిధము

ఈక్రింది పదములను గమనింపుము

1 అడఁుప, మెలఁుప కల త, వలఁతి

2 మాఁకులు గోఁగులు తోఁచెజుక్కలు

మొదటి వరుసలోని అర్ధానుస్వారములు. అవి యా పదములలో సహజములుగనే యున్నవి

ఇట్లు పదములలో సహజములగు నర్ధానుస్వారములు సిద్ధములు

రెండవవరుసలోని వెట్టివి ! శాస్త్రముచేత - సాధింపఁబడినవి

ఇట్టివి సాధ్యములు

సూ అరానుస్వారము సిద్ధము సాధ్యమని ద్వివిధము

గమనిక:—



ఇట్లు బిందువు నాలుగు విధములు. అర్ధబిందువు తెలుఁగు భాషయందే కాని, సంస్కృతమందు లేదు.

ఈపదములను బరిశీలింపుము.

1 వంకర, 2 మంచము, 3 చెనఁటి, 4 చేత, 5 పంపు.

2. 1 అంగడి, 2 సంజ, 3 ఆఁడుది, 4 ఆఁదోక 5 అంబారి.

ఈరెండు వరుసలలోని పదము లేభాషలోనివి? తెలుఁగు పదములు. వీనిలో ననుస్వారము లుకలవుకదా? ఇందు రెండవ వరుసలోని పదముల యనుస్వారములకుఁ దర్వాత నేయక్షరములుగలవు? మొదటి వరుసలోఁ బరుషములు. రెండవవరుసలో సరళములు.

ఇట్లు తెఱుఁగుపదములలోఁ బరుష సరళములకుఁ బూర్వ మేబిందువుండును !

సూ · సంస్కృత సమేతరములగు తెలుఁగుశబ్దములలోఁ బరుష సరళములకు ముందే బిందువుండును

గమనిక —కఫసారి శంభువు వంశము సింహము ఇట్టి సంస్కృతశబ్దములలో నీనియమములేదు కావున నీ శబ్దములన్నియు సంస్కృతశబ్దములని గ్రహింపవలెను ఈక్రిందివానిని జదువుము

1 అలఁతి మెలగు అనఁటి అడఁకువ, ఇందలి బిందువులేవి ! అర్థబిందువులు ఇవన్నియు సిద్ధములే వీనిపూర్వమెట్టి యచ్చులుగలవు? హ్రస్వములు. ఈపదములకు మఱొకరూపముండునా ! అలంతి మెలంగు అనంటి అడంకువ అనియు నుండును

హాస్యముబూఁది యటనున్న ఎట్లు మాఱినది!

సూ హాస్యముబూది సిద్ధఖుడబిందువు వికల్పముగ పూర్ణబిందువగును

ఈ క్రింది పదములను జదువుము.

1 కాబట్టి, 2 క్రీఁదొడ, 3 వాడు, 4 పాఁత 5 మేఁత

ఈపదములలోని యనుస్వారములకుఁ బూర్వమున్న యక్షరములేవి? దీర్ఘాక్షరములు ఇచ్చటిఅటనున్న యెప్పుడును వ్యాకరణముచేత నిండునున్న కాదు

సూ దీర్ఘముమీఁద సాధ్యపూర్ణానుస్వారము లేదు.

ఈపదములను జదువుము

1 అలఁత, 2 కలఁత, 3 వలఁతి.

2 అఁట ఇఁక, ఇఁగ, చుఁడు

పై వరుసలోని బిందువేది? అర్ధబిందువులు ఈబిందువులకుఁ బూర్వమెన్ని హ్రస్వములు గలవు. రెండేసి

రెండవవరుసలోని బిందువులకుఁ బూర్వమెన్ని యక్షరములు ఒకటిమాత్రమే ఈవిషయము శ్రద్ధగా గమనింపుము

తెలుఁగుభాషలో అఁట ఇఁక ఇగ చుడు ఈ శబ్దములలోఁదప్ప మాట మొదటి పొట్టి యచ్చు తర్వాత నటునున్న యుండదు

ప్రశ్నలు

1 అనుస్వార మెన్నివిధములు గలది?

2 సిద్ధము సాధ్యము అనఁ నేమి?

3 తెలుఁగులో బిందువెక్కడ నుండును?

4 సంస్కృతపదములు తెలుఁగు పదములు తెలిసికొనుట యెట్లు?

5 దీనిమీది యటునున్న నెటునున్న యగును?

6 దీర్ఘమున మీఁద నేపూర్ణానుస్వారముండదు

7. మొదటి హ్రస్వముతర్వాత నఱనున్న గల పదము లేవి?

8. (1) ఈక్రిందిభాగమందలిబిందులెట్టివో తెలుపుము. నాప్రియమిత్రుఁడు చిత్రకృవుఁడు నాకు నేత్రో త్సవము జేయుచున్నాఁడు. వలలో దగులొక్కన్న పావురములఁజూచి చెలికాఁడా! యిదియేమని యడిగెను.

(2) చిత్రకృవుని బంధము ఛేదించుటకయి సమీపింపఁగా నాతఁడిట్లనియె.

5 వ పా ఠ ము

పదవిభేదములు. తత్సమతద్భవదేశ్యాన్యదేశ్యముల ఈపదములు గుర్తించు పద్ధతి తత్సమములేర్పడురీతి.

బాలకులారా! నామవిభక్తులును, క్రియావిభక్తులును జేరినవి పదములని క్రిందితరగతిలోఁ జదివియుంటిరి. ఆంధ్రభాషలోని పదములు తత్సమములు తద్భవములు, దేశ్యములు, అన్యదేశ్యములు నని నాల్గువిధములనియు వెనుకటివుస్తకములో గ్రహించియున్నారు.

తత్సమములనఁగా సంస్కృత ప్రాకృతసమములగు పదములుగదా!

తత్సమశబ్దముల నెట్లుగుర్తింపవలయునో గమనింతము.

అచ్చతెలుఁగులోలేక సంస్కృతభాష యందుమాత్రమే యుండునక్షరములేవి?

ఋ ౠ ఌ ౡ : ఖ, ఘ, ఙ, ఛ, ఝ, ఞ, ఠ, ఢ ణ, ధ, ఫ, భ, శ, ష, అను నక్షరములు.

ఈయక్షరములుగల శబ్దములను గొన్నింటిని చెప్పము.

1. ఋషి, ఆఖండలుఁడు, ఛత్రము, ఝరము, షండము జ్ఞానము, శౌర్యము, ఇట్టియక్షరములుగల పదములన్నియు దత్సమములు.

ఈపదము ల దదువుము.

1. స్యందనము. 2. వ్యయము, 3. జ్వరము

1. ఈపదముల మొదటి యక్షరము లెట్టివి? సంయుక్తాక్షరములు.

2. సంయుక్తాక్షరములు మొదటఁగలపదములు తత్సమములు

గమనిక : తెలుగు, తాత్రిదు, ద్రబ్దిలగు, సంస్కృతము బ్రహ్మతాత్రిసము.

శేషసంయోగము కీనియమములేదు.

శేషసంయుక్తములు వ్యాజ్యము అను తెలుగు శబ్దము మాత్రము సంయుక్తాదిగా నున్నది.

తెలుఁగుపదముల మొదటలేని యక్షరములేవి?

ఱ, ఐ, ఔ, వు, వూ, ఒ, ఓ

ఇవిగల పదములఁ గొన్నింటిని గమనింపుము.

ఱంపుడు, ఐతెలి, ఔతత్రియూతత్రి, ఓఢ

3 ఇవన్నియు తత్సమపదములు యు ై జై వు, వూ, వొ, వో లు మొదటఁగల పదములు తత్సమములు

ఈపదములను బరీక్షింపుము.

1 కంసుఁడు 2 వంశము 3 స్తంభము ఇచ్చటఁ బూర్ణానుస్వారములు స్థిరవర్ణములకు బూర్వమున్నవికదా తెలుఁగుపదములలోఁ బరుషసరళములకు ముందే బిందువుండునుగాని స్థిరవర్ణములకుఁ బూర్వముండదు కాన నిట్టిపదములు తత్సమములు

సూ పరుషసరళేతరవర్ణములకుఁ బూర్వము బిందువున్న పదములు తత్సమములు

4 1 మత్స్యము 2 నిర్వ్యాపారము 3 మహాత్మ్యము

ఈపదములలో సంయుక్తాక్షరములు రెంటికంటె మించియున్నవికదా! తెలుఁగులో రెండుహల్లుల సంయోగము తప్ప నంతకంటె నధికముండదు కావున నిట్టి త్ర్యక్షర సంయుక్తపదములు తత్సమములు

వీనిని గమనింపుము

ఎ ఒ చ జ ఁ ఆ, ఈ యూఅక్షరములును నచ్చ తెలుఁగులోఁ దప్ప సంస్కృతమునందవుగదా ఈయక్షరములుగలపదములు తద్భవములు దేశ్యములు (తెలుఁగు పదములు) అని గుర్తింపవలయును

తత్సమము లెట్లుపేరడునో తెలిసికొందము. సంస్కృత ప్రాకృతశబ్దములకుఁ గొలదిమార్పులతో తెలుఁగువిభక్తులను జేర్చినవి తత్సమములని మిగిలినవానిలో నేర్చుకొనియున్నారు. దాని వివరమును దెలిసికొనవలయును

రామ అనుశబ్దము. ఇది అకారాంతము మహద్వాచకము, పుంలింగము, ఇట్టినామముల తుది అకార ము కార ముగా మాఱును. రాము-అని యుండఁగా అకారాంత పుంలింగమహద్వాచక శబ్దములకుఁ బ్రథమైకవచనమున డుజ్ వచ్చును. రాము+డుజ్. జకారము డుప్రత్యయమునకు పూర్వము సున్నను సంపాదించి తొలఁగిపోవును. కావున 'రాముఁడు' అను తత్సమరూప మేర్పడును.

సూ : అకారాంత పుంలింగ మహద్వాచకముల నామంబు
తుదియకారమున ఉకారమునఁ డుజ్వర్ణకమును
వచ్చును. కృష్ణ, గోవింద, ధీర, భీమ, శివ

గమనిక:— మొదలగు వ్రకాంత మహద్వాచకములకు రూపములిట్లేయుండును.

ఈరూపములను జదువుము.

1 వృద్ధుఁడు, వృద్ధు 2 గృహస్థుఁడు, గృహస్థు
3 మూర్ఖుఁడు, మూర్ఖు,

ఈపదములకు డు ప్రత్యయము చేర్చియు, లోపించియు రెండురూపములు నుండునని గుర్తింపుము. భట్టశబ్దము

నకు మాత్రిము భట్టుఅసియొక్క వృద్ధాదుల డుబ్వర్ణకము నకు లోపము వికల్పముగనగును

ఈరూపములఁజదువుము

1 మోధుఁడు. మోధ 2 శుంఠుఁడు శుంఠ 3 దూతుఁడు దూత

వీనిలో డు ప్రత్యయాంతరూపములను స్త్రీసమరూపములను గమనింపుము

స్త్రీవాచకములు గాకపోయినను ప్రథమైకవచనమునఁ ప్రత్యయముండనిశబ్దములు స్త్రీవాచకములు అని తెలిసికొనుము

సూ : మోధమొదలగు శబ్దములు బహుళముగా స్త్రీసమములగును.

ఈశబ్దములను గమనింపుము,

వృక్షము - కళత్రము.-

వీనిలోవృక్షశబ్దము అనుహద్వాచకము కళత్ర శబ్దము నపుంసకము రెండును. అకారాంతములే వీనికి ముప్రత్యయము వచ్చును

సూ : అకారాంతములగు నమవాత్తులకును నపుంసకలింగములకు మువర్ణకముపచ్చున

ఈశబ్దములజదువుము :

వృక్షములు, వనముచేత ధనముపలన, ఇచ్చట ప్రత్యయము లేవి ! లు, చేత పలన ముపర్ణముగాక మిగి

లినవిభక్తులు చేరినప్పుడు అమహత్తులకును నపుంసక లింగ
ములకును 'ము' ఆగమముగా వచ్చును ఇదిప్రత్యయము
గాదు ఆగమమని గ్రహింపుము.
ఈరూపముల విశేషమును జూడుము

1 వృక్ష్మ్మ్ల 2 వృక్షంబు వృక్ష్మ్ములు వృక్ష
బులు ఇందలి మార్పేమి ? 1 రూపములో ముపర్ణకమునకు
ద్విత్వమును 2 వరూపములో 'ంబు' వర్ణముచ్చినవిగదా ?
సూ : ముపర్ణకమునకు ద్విత్వమైనను, పూర్ణబిందువుతో
గూడిన బుపర్ణమైననుగూడ వికల్పముగవచ్చును
ఈపదములను గమనింపుము

1 చరిత్రిము చరిత్ర, అభిలాషము అభిలాప

వీనిలో ముపర్ణకముండియు లేకయు రెండురూపములు
కర్భ పనస మున్నగుశబ్దములకు ముపర్ణకముగల రూప
ముండదు ఇట లోపము నిత్యము
సూ చరిత్రాదుల ముపర్ణకము బహుళముగా లోపించును
ఎనిని గుర్తింపుము :

1 మిత్రము, మిత్రుడు. శరణము శరణుడు
ధాత్రి పాత్రుడు. ప్రధానము, ప్రధానుడు - ఇందు
ముపర్ణకము డపర్ణకముచ్చిన రెండురూపములుకలవుకదా
ట్టి మిత్రము మున్నగు శబ్దములు ద్వివిధరూపములను
ందును.

నపుంసకలింగము లయిమహాద్యాచకములగు మిత్రాది శబ్దము పుంలింగతుల్యములు విభాషనగు.

గమనిక: సూర్యవాచకమగు మిత్రశబ్దము మిత్రుండని యేయుండును. గాని మిత్రము అని యుండదు.

ఈపదములను గమనింపుము :

వజ్రములు, వజ్రాలు, రత్నములు, రత్నాలు, వజ్రాల్, రత్నాల్, వజ్రాన్, రత్నాన్ ఇచ్చట లు, ల, న అనునవి పరమయినపుడు వజ్రము, రత్నము అనుశబ్దములమువర్ణకములోపించి వెనుకహ్రస్వముగా మాతి నదని గుర్తింపుము.

సూ : లు, ల, న లు పరంబగునపుడు కొన్నిశబ్దముల ము వర్ణము లోపించును. తత్పూర్వస్వరము దీర్ఘ మగును.

ఈశబ్దములను గమనింపుము.

మేఘుము, మేఘుఁడు,. సముద్రము, సముద్రుఁడు. ఇవియమహాద్యాచకములయిననుమహాద్వివచనయుందుఁ గొన్ని శబ్దములకు డప్రత్యయము వచ్చునని గ్రహింపుము.

రాములు, ధనములు, వనములు, ఇవన్నియు బహువచనములు. బహువచనమునందు లు ప్రత్యయమువచ్చును.

సూ : లు వర్ణకము బహువచనమునం దగును.

ఇకారాంతములు

వీనిని గుర్తింపుము.

హరి, కరి, గిరి ఇవి ఇకారాంతములుగదా! ఇట్టి వానికి విభక్తివచ్చి లోపించును.

వీనిని గమనింపుము.

హరి+లు, కరి+లు, మతి+లు-ఇచ్చట బహు వచనము పరమయినపు డికార ముకారముగా మారునని గ్రహింపుము.

హరులు, గిరులు మొదలగునవి.

ఉకారాంతములు

ఈపదములన్ను జదువుము.

గురువు వధువు, తరువు ఇందలి ప్రత్యయమేది? వు ఇవి ఉకారాంతములుగదా! ఇట్టి శబ్దములకు వు ప్రత్యయమువచ్చును ఉకారాంతములగు మహద్వాచకములయినచో వు ప్రత్యయము డు ప్రత్యయముగూడ వచ్చును విష్ణువు విష్ణుడు వసువు, వసుఁడు మొదలగునవి

గమనిక —వీనిని జదువుము

తరువులు తరులు, గురువులు, గురులు వు ప్రత్యయముగాక మిగిలిన విభక్తులు పరమయినచో నుకారాంతములకు వు వర్ణము బహుళముగాగల్గును. గోపుశబ్దమునకు వు గాగమము నిత్యము.

ఋకారాంతములు

ఈశబ్దములను గమనింపుము

1 జామాత, భర్త, కర్త, భోక్త, ఇవి సంస్కృత
మున ఋకారాంతములు వీనికి అకారమువచ్చి విభక్తి
లోపించునని తెలిసికొనుము

నూ ఋకారాంతములకు అత్యంబును స్త్రీపదాభావమును
అగును

వీనిని జదువుము

దీర్ఘాంతములు

సీతా, రమా పార్వతీ ఇవన్నియు దీర్ఘాంతములు.
వీని దీర్ఘము హ్రస్వమగును.

సీత రమ, పార్వతి.

నూ నామముల తుది దీర్ఘమునకు హ్రస్వమగును

వీనిని గమనింపుము.

స్త్రీ, శ్రీ, మా, ఇట్టి యేకాక్షరశబ్దములకు పై విధ
ముగా హ్రస్వముగాదు

నూ ఏకాక్షరములకు హ్రస్వముగాదు

హలంతశబ్దములు

ఈశబ్దములను గమనింపుము

దుక్కు, దిక్కు సంస్కృతమున వీని పరిభాషావిభ
క్తులు దుక్, దిక్ అనియుండును ఇవి యన్నియు హలంత

ములు అనియే తెఱఁగులో బాహితపదికలై తుదిహల్లునకు ఉత్వమును, ద్విత్వమునందును దుక్కు, దిక్కు, మొ॥

సూ సంస్కృతప్రథమైకవచన తుల్యమయినది తెఱఁగున నామమగును వీని తుదిహల్లున కుకారమును ద్విత్వము నగును

వాకు-వాక్కు-స్వరాటు-స్వరాట్టు.

ఇట్లు దీర్ఘముదీది హల్లులకు మాత్రముద్విత్వము వికల్పమని తెలిసికొనుము

వీనిని జదువుము.

ఋత్వజుఁడు - ఋత్విక్కు, వణిజుఁడు - వణిక్కు, త్వచము - త్వక్కు

వీనియందు రెండురూపములుండుట విశేషము వీని విశేషమును దెలిసికొనుము

అమంతెమ్ ధనవంతెమ్ విద్వాంసమ్ ఇట్టి సంస్కృత ద్వితీయైకవచనాంతముల తుదిముకారములోపించి ప్రాతిపదిక యగును వానికి మిగిలినవానికి వలె విభక్తులుగలుగును

సూ : మతుబాదికము ద్వితీయైకవచనాంతమందు నామమగును

సూ మతుబాదికము మకారములోపించి, యజంతముల వలె నివి ప్రత్యయములనుబొందును

7 జగత్తు జగము, ఇందిజిత్తు ఇందిజి ఈశబ్దముల తకారలోపమును గుర్తింపవలెను

సూ జగదింద్రజిత్తుల తకారమునకు లోపంబు విభాష నగును.

సాంతశబ్దములు

సం	అంధ్రము
పయః	పయస్సు
సరః	సరస్సు
వయః	వయస్సు

ఇవి సంస్కృతమున సకారాంతములు వీనికి నుకారము ద్వితీయ నిత్యముగా వచ్చుటను గమనింపునది ఈశబ్దముల విశేషమును గ్రహింపుము

సం	ఆం
యశః	యశస్సు
తేజః	తేజస్సు
వక్షః	వక్షస్సు

ఇవియు సకారాంతములే కాని సకారము వికల్పముగ లోపించి ముపర్ణమువచ్చును కావున వీనికి యశము తేజము, వక్షము అనియు యశస్సు తేజస్సు వక్షస్సు అనియు రెండురూపములుండును

ఈసకారాంతముల విశేషములను గ్రహింపుము

సం	ఆం
మనః	మనస్సు మనసు మనము

సం.-	ఆం.
శిరః	శిరస్సు శిరసు శిరము

వీనికి సకారములోపించుటయు ద్విత్వమువచ్చుటయు వికల్పముగదా!

ప్రశ్నలు

1 తత్సమములను గుర్తించుటయెట్లు?
2 తెలుఁగుపదములలో బిందువెచ్చటనుండును
3 ఇకారాంత శబ్దముల ఏకవచనమున మార్పేమి?
4 ఋకారాంతముల ప్రథమావిభక్తియేది?
5 హలంతము లెట్లేర్పడును?
6 సకారాంతముల విశేషమేమి?

అభ్యాసము

ఈశబ్దముల రూపనిష్పత్తి చేయుము.

1 రామ ప్రథమా—బహువచనము
2 శ్రీ ప్రథమా—ఏకవచనము
3 వయస్సు సప్తమీ—ఏకవచము
4 ఋత్విక్కు- ద్వితీయా—ఏకవచనము

2. ఇవి తత్సమ పదములని యెట్లుచెప్పఁగలవు?

యముడు, సంయమి, సింహము, రథము, అశని, పరుషము, స్వయము.

3 ఈపదముల ప్రీతిపదిక లేవి?

హనుమంతుఁడు మరుత్తు భీమున్కి, ధనవంతుఁడు

6 వ పాఠము

నామములు—విభక్త్యంత రూపములు

నామములకు విభక్తులుచేరి పదములగుచున్నవని క్రిందితరగతులలో మీరు నేర్చియున్నారు ఆ విభక్తులుచేరిన నామరూపములు కొన్ని యుదాహరణమునకుఁ జూపఁబడుచున్నవి

నామములు పురుషులఁజెప్పునవి మహద్వాచకములనియు స్త్రీలఁజెప్పునవి మహతీవాచకము లనియుఁ దక్కినవాని ననఁగా పశువులు పక్షులు మొదలగువానిని 'అమహద్వాచకము' లనియు నందురు

వచనములు 'ఏకవచనము' 'బహువచనము' అని రెండువిధములు.

మహద్వాచకము అకారాన్తనామములు

	నామము (రామ)	
	ఏకవచనము	బహువచనము
ప్రథమావిభక్తి	రాముఁడు	రాములు
ద్వితీయావిభక్తి	రాముని	రాములను
తృతీయావిభక్తి	రామునిచేత (చే) (తోడ) (తో)	రాములచేత (చే) (తోడ) (తో)

చతుర్థీవిభక్తి	రామునికొఱకు	రాములకొఱకు
	(కై)	(కై)
పంచమీవిభక్తి	రామునివలన	రాములవలన
	(కంటె)	(కంటె)
	(పట్టి)	(పట్టి)
	(నుండి)	(నుండి)
షష్ఠీవిభక్తి	రాముని	రాములకు
	(యొక్క)	(యొక్క)
	(లో)	(లో)
	(లోపల)	(లోపల)
సప్తమీవిభక్తి	రామునియందు	రాములయందు
	(న)	(నన్)
సంబోధన ప్రథమా విభక్తి	ఓ, ఓయి, ఓరి రాముఁడ	(ఆ) ఓ రాములార

ఇట నామమునకు · విభక్తి చేరుటకుముందు 'ఉకారము' చేరుట గమనింపుము. తృతీయాది విభక్తుల యేక వచనమున 'ని' బహువచనములందు 'ల' అను నక్షరములు విభక్తులుకావు. అవి యాగమములని గ్రహింపుము.

గమనిక:—'ఏగ' మొదలగువానికి ఉకారమురాదు. ఉ 'బాల' మొదలగు శబ్దములకు బహువచనమున 'లు' కు

బదులుగా 'రు' వచ్చుట విశేషము. ఉ॥ బాలురు, బాలు రచే, బాలురకై, అల్లురు, గోపాలురు, నృపాలురు మొద లగునవి యిట్టివి.

మహద్వాచకము ప్ర. ఏ. మగఁడు. బ. మగలు.

ఇకారాంతము హరి=విష్ణువు.

	ఏ.	బ.
ప్ర.	హరి	హరులు
ద్వి.	హరిని	హరులను
తృ	హరిచేత	హరులచేత
చ.	హరికొఱకు	హరులకొఱకు
పం.	హరివలన	హరులవలన
ష.	హరికి	హరులకు
స	హరియందు	హరులందు
సం.	ప్ర. హరి (హరీ)	హరులార.

ఈశబ్దముల 'ని' 'ము' ఆగమములు లేకుండుట గమ నింపుము. దీనికి ప్రథమ విభక్త్యేకవచనమున నేవిభక్తి యుఁ జేరలేదు. స్త్రీవాచకములకు నిచట విభక్తిచేరదు. కాబట్టి యిట్టి శబ్దముల స్త్రీసమములందురు.

మహద్వాచకము 'గురు' ఉకారాన్తము

ఏ.	బ.
ప్ర. గురుఁడు, గురువు	గురులు, గురువులు

ద్వి	గురుని, గురువును	గురులను, గురువులను
తృ	గురునిచే, గురువుచే	గురువులచే గురువులచే

ఇట్లే తక్కినవి యూహింపుము అందు అకారాన్తము వలె డు' చేరుటయు, అదిగాక 'వు' చేరుటయు విశేషము అది యన్నివిభక్తు లందును గనఁబడును.

మహద్వాచకము

	ఋకారాన్తము	పితృ
	ఏ.	బ
ప్ర	పిత	పితలు
ద్వి	పితను	పితలను

ఇట్లే తక్కినవి యూహింపుము ఇందుఁ 'ఋ' కార ముపోయి 'అకారము' చేరుట విశేషము

గమనిక — విధాతృ' మొదలగువాని కకారము వికల్పముగా వచ్చును అప్పుడు విధాతృ విధాత యను నామము లుండును

	ఏ	బ
ప్ర	విధాతృఁడు	విధాతృలు
	విధాత	విధాతలు
ద్వి.	విధాతృని	విధాతృలను
	విధాతను	విధాతలను

ఇట్లే తక్కినవి

ఇఁక మహతీ వాచకములఁ జూతము.

సంస్కృతములోని 'ఆకారాన్తములు' తెలుఁగున 'అ కారాన్తములు' గా మారును.

సం.	తె.	సం.	తె.
రమా	రమ	విద్యా	విద్య
సీతా	సీత	నదీ	నది
బాలా	బాల	లతా	లత

ఒకేయక్షరముగల సంస్కృతపదములకు హ్రస్వము రాదు.

సం.	తె.
శ్రీ	శ్రీ
స్త్రీ	స్త్రీ

ఆకారాన్తము మహతీవాచకము. రమ=లక్ష్మి. వీనికి వ్రథమైక వచనమున విభక్తి చేరి లోపించును.

ఏ.	బ.
ప్ర. రమ	రములు
రమను	రములను
రమచే	రములచే

తక్కినవి పూర్వమువలెనే యూహింపుము.

ఇకారాన్త మహతీవాచకము యువతి.

	ఏ.	బ.
ప్ర.	యువతి	యువతులు
ద్వి.	యువతిని	యువతులను

తక్కినవి పూర్వమువలె నూహింపుము.

ఇట బహువచనమున ఇకార ముకారముగా మారి నది. చూడుము.

నూ : బహువచనము పరమగునప్పుడు ఇకార ముకారము గా మారును.

ఉకారాన్త మహతీవాచకము వధు=కోడలు.

	ఏ.	బ.
ప్ర.	వధువు	వధువులు
ద్వి.	వధువును	వధువులను

తక్కినవి పై వానివలెనే యూహింపుము.

అమహద్వాచకములు; వీనికి 'ము' వర్ణకము ప్రథమైక వచనమునఁ జేరును.

అకారాన్తము. 'జ్ఞాన'

	ఏ.	బ.
ప్ర.	జ్ఞానము	జ్ఞానములు
ద్వి.	జ్ఞానమును	జ్ఞానములను
తృ.	జ్ఞానముచేత	జ్ఞానములచేత

ఇట్లే తక్కినవి యూహింపుము.

వీనియందు ప్రథమావిభక్తి యేకవచనమునందుఁ దక్క తక్కినచోట్లఁగల 'ము' అనునది విభక్తికాదు. అవి 'ఆగమము'

సూ : ఒకవిభక్తిపై మఱియొక విభక్తిజేరదు.

జ్ఞానము, జ్ఞానమ్ము, జ్ఞానంబు అనియు రూపము లుండును ఇట్లే అన్ని మువర్ణములకును వచ్చును.

ఉ : ధనము, ధనమ్ము, ధనంబు, కలముచే, కలమ్ములచే, కలంబులచే.

సూ : మువర్ణమునకు ద్విత్వముగాని, పూర్ణబిందువుతోఁ గూడిబు వర్ణముగాని వికల్పముగా వచ్చును.

వీనిని జదువుము.

ఏ.	బ.
చరిత్రము, చరిత్ర.	చరిత్రములు, చరిత్రలు.

సూ : చరిత్ర మొకటగువాని మువర్ణకము వికల్పకముగా లోపించును.

గమనిక:—'గో' శబ్దమునకు 'వు' చేరును.

ఉ : గోవులు, గోవులు.

వజ్రము, వజ్రములన్, వజ్రమునన్,
వజ్రాలు, వజ్రాలన్, వజ్రాలన్.

సూ : లు, ల, న అనునవి పరమైన మువర్గము లోపించు టయు, వానిపూర్వాచ్చు దీర్ఘమగుటయు వికల్ప ముగా నగును

ఉ పగడాలు వేపాలు మొదలగునవి

ప్రశ్నలు

1 ప్రథమావిభక్తి 'డు, చేరుమాటల రెంటిని చేరని మాటల రెంటిని వ్రాయుము.

2 స్త్రీసమము లనగేమి? రెండుదాహరణములనిమ్ము

3 విధాత్రు గురు ఈశబ్దములను ద్వితీయా బహు వచన రూపముల వ్రాయుము.

3 మహతీ మహద్వాచకములకు ముఖ్యమగుభేద మేది?

5 హరులు, గిరులు ఇట జరిగిన విశేషమేమి?

6 వజ్రాలు పగడాలు, ఈరూపము లెట్లయినవి?

7 వనంబులు, ధనమ్ములు, ఈమాటల సాధించుటకు సూత్రములేవి?

8 'వు' వర్గకముచేరు రెండుమాటలు వ్రాయుము.

అభ్యాసము.

ఈశబ్దముల యన్ని విభక్తులు వ్రాయుము.

'అల్లు' 'తల్లి' 'పాల'

7 వ పా ర ము

సర్వనామములు – విభక్త్యన్తరూపములు

(నామవాచకమునకు బదులుగాఁ బ్రయోగింపఁబడు వానిని సర్వనామములందురు నామములవునరుక్తి లేకుండఁ జేయుటకిని యుపయోగపడును వీనికి నామవాచకములవును వలె లింగవిభక్తిమాత్రిముండదు

వీనినైదువిధములుగా విభజింపవచ్చును

1 పురుషవాచక సర్వనామములు

2 సంబంధవాచక సర్వనామములు

3 నిర్దేశక సర్వనామములు

4 ప్రశ్నవాచక సర్వనామములు

5 సంఖ్యావాచక సర్వనామములు.

నీ మీ, నా, మా, మన, తా, వాఁడు, అది ఆవె యనునవి పురుషసర్వనామములు.

మరియొక సర్వనామముతో సంబంధము కలుగునవి సంబంధవాచక సర్వనామములు

ఉ . ఎవడు సంతుష్టుఁడో వాడు నిత్యసుఖి

ఆ ఈ ఏ యనునవి నిర్దేశకసర్వనామములు

వీనికి విశేషణ సర్వనామములనియు వ్యవహారము

ఏవి, ఎందఱు, ఏమొకలగునవి ప్రశ్నవాచక సర్వనామములు

అందఱు కొన్ని, ఒకటి మొదలగునవి సర్వనామ
ములే కాని నామవాచకములకు బదులుగా రావు ఇట్టివి సం
బ్యావాచక సర్వనామములు
ఈదిగువఁ గొన్నిటికి విభక్త్యంతరూపము లీయఁబడుచున్నవి

మధ్యమ పురుషసర్వనామము 'నీ'

	ఏ	బ
ప్ర	నీవు, ఈవు	మీరు, మీరలు, ఈరు ఈరలు
ద్వి	నిన్ను	మిమ్ములను, మిమ్మును మిమున్
తృ	నీచేత(చేఁ మ్రొ)	మీచేత (చేన్ మ్రొ)

తక్కినవిభక్తులు

ఉత్తమపురుష సర్వనామము 'నా'

ప్ర	నేను ఏను	మేము ఏము నేము, మనము
ద్వి	నన్ను	మమ్ము మము
తృ	నాచేత	మాచేత

తక్కిన విభక్తులు

ప్రథమపురుష 'తా'

సర్వనామములు

	ఏ	బ
ప్ర	తా	తాము, తమరు, తారు
తృ	తనచేత	తమచేత

తక్కినవి పూర్వమురీతినే యూహింపుము.

ప్రథమపురుష మహద్వాచక సర్వనామము.

వా.

	ఏ.	బ.
ప్ర.	వాఁడు	వారు, వాండ్రు, వారలు
ద్వి.	వానిన్	వారిన్, వాండ్రిన్, వారలన్
తృ.	వానిచేత	వారిచేత, వాండ్రిచేత వార లచేత

ఇట్లే తక్కివి యూహింపుము

ప్రథమపురుష మహతీసర్వనామము.

ఆ

	ఏ.	బ.
ప్ర.	ఆమె	వారు, వారలు, వాండ్రు
	ఆకె	,, ,, ,,
	ఆవె	,, ,, ,,
ద్వి.	ఆమెను	వారిన్, వారలన్, వాండ్రిన్

మొదలగునవి.

ప్రథమపురుష 'అనహత్' సర్వనామము.

ఆ.

	ఏ.	బ.
ప్ర.	అది	అవి
ద్వి.	దానిని	వానిని

తృ దానిచేత్ వానిచేత్

మొదలగునవి

పూజయందు బహుత్వమైకవచనము మహద్వాచకము సకు అయిన ఈయిన అతడు ఇతడు మొదలగురూపము లగును.

'మనము' అనునది నిత్యబహువచనము ఇది ఉత్తమ మధ్యమ పురుషములకుగలిసి యుపయోగింపబడునది

మనము=(నీవును నేనును)

బ

ప్ర మనము

ద్వి మనల్

తృ మనచేత్

మొదలగునవి

విశేషణ సర్వనామములు (1) నిర్దిష్ట సర్వనామ ములు (2) అనిర్దిష్ట సర్వనామములు (3) సంఖ్యావాచక సర్వనామము లు అని 3 విధములు

అది ఇవి యని తమతోసంబంధించినవానిని నిర్దేశించు నవి ఆ ఈ అనునవి అనిర్దిష్టసర్వనామములు అట్లు నిర్దేశిం చనవి యనిర్దిష్టసర్వనామములు.

ఉ —అన్ని, ఇన్ని, కొన్ని, పలు అందఱు, పెక్కు— మొదలగునవి

సంఖ్యను జెప్పుటకు వినియోగింపబడునవి.

4 వ ఘా ర ము

సంఖ్యావాచక సర్వనామములు

ఉ · ఒక్కఁడు ఒక్కరిత, ఒక్కటి
ఇద్దఱు, రెండు, ముగ్గురు మూఁపురు
మొదలగునవి

వీనికి రూపభేదములు పెక్కులుగలవు గ్రంథపఠన ముచే విద్యార్థు లనుభవము సంపాదించి వీనినిగుర్తింపవలెను

ప్ర శ్న లు

1 సర్వనామమనగా నేమి ?

2 అది యెన్నివిధములు ?

3 పురుషవాచకసర్వనామముల మూఁటినిదెల్పుము

4 అనిర్దిష్ట సర్వనామములనఁగా నేమి ?

అ భ్యా స ము :

ఈదిగువవానిలోని సర్వనామముల గుర్తించి యవి యేసర్వనామము లో చెప్పుము

పాండవు లరణ్యమునకుఁబోయిరి వారు ధౌమ్యుని పురోహితునిగా నొనర్చికొని యాతని యనుమతిని జరించెడి వారు వారిని పలువురు బ్రాహ్మణు లనుసరించిరి ఆవిప్రుల పోషింప ధర్మజుఁడు సూర్యు నారాధించెను. అందఱిని సంతుష్టిపరచుటకే కలశము సూర్యుఁ డొసంగెనే యదియే సమస్తపదార్థము ల సృష్టించి యెల్లరకు బంచిపెట్టెను

8 వ పా ర ము

ఔపవిభక్తిక పదములు

ఈపదములను జదువుము.

1 కాలు+ఇ=నికాలు+ఇ+అందు

2 అన్ని అన్నిటిని అన్నిటిచేత.

3 గోయి గోతులు గోతియందు

మొదటివరుసలోని అందు అను ప్రత్యయములు చేరినపుడు గలిగినమార్పేమి? 'కాలు' శబ్దములోని ఉకార మికారముగామారినది అట్లే 2, 3 వరుసలపదముల గమనింపుము 2 వ వరుసలో 'టి అధికముగా వచ్చినది మూడవవరుసలో 'యి' వర్ణమునకు బదులు 'తి' వచ్చినది ఇవి యన్నియు 'ని' అందు, లు, చేత, అనువిభక్తి ప్రత్యయములకు బూర్వమేవచ్చినవి.

ఇట్లు కొన్ని నామవాచకములకును, సర్వనామముల కును ద్వితీయాద్యేకవచనములకును చేరునప్పుడు, విభక్తి సమీపమున ఇ, టి, తి, చేరును వీనికే ఔపవిభక్తులని పేరు విభక్తి సమీపమునఁ జేరుటచేత నివి ఔపవిభక్తికములయినవి ఇవిచేరినపదములు ఔపవిభక్తికాంతములు. అని మీరిదివరలో నేర్చికొనియున్నారు ఇవి కొన్నిటికి అంతుదియక్షరమున కాదేశముగను గొన్నిటికాగమముగను

గొన్నిటికి ద్వివిధముగను వచ్చునని యు గమనించియున్నారు. ఇచ్చట గొన్ని పదముల రూపములను గమనింతము.

ఇవర్ణము

1	ఊరు	ఊరిని	ఊరియందు
2	గ్రామ	గ్రామని	గ్రామనిచేత
3	కోడలు	కోడలిచేత	కోడలివలన
4	చెల్లెలు	చెల్లెలిని	చెల్లెలికొఱకు
5	గ్రావేలు	గ్రావేలికి	గ్రావేలియందు
6	ఒడలు	ఒడలియందు	ఒకలికయి.

టివర్ణము—ఆగమము

1	అన్ని	అన్నిటిని
2	ఎనిమిది	ఎనిమిదిటికొఱకు
3	తొమ్మిది	తొమ్మిదిటిని.

టివరము ఆదేశము

1	కాఁబేలు	కాఁబేటిచేత
2	కుందేలు	కుందేటికొఱకు
2	కాడు	గ్రాటిని.

'టి' ఆగమాదేశములు రెండును—

1	మొదలు	మొదలిటిని
2	రెండు	రెండిటిని
3	పగలు	పగలిటిని
4		'ంటి'

20512

సూ : హ్రస్వముతర్వాతవచ్చిన టివర్ణము పూర్ణబిందు పూర్వకము బహుళముగా నగును.

1	కొన్ని	కొన్నింటిని	కొన్నిటిని
2	అన్ని	అన్నింటిని	అన్నిటిని
3	పగలు	పగలింటిని	పగలిటిని

ఈపదముల విశేషమును గ్రహింపుము.

1	కన్ను	కంటికొఱకు
2	విల్లు	వింటియందు
3	ముల్లు	ముంటిచేత
4	మిన్ను	మింటికయి.

ఇచ్చట 'ంతి' నిత్యమని గ్రహింపుము.

సూ : పదము తొలిహ్రస్వముగాని టివర్ణము నిత్యముగా బిందుపూర్వకమగును.

ఇ-టిరెండును పర్యాయమునవచ్చుట.

1 నోరు, నోరిని, నోటిని, నోరిచేత, నోటిచేత.

ఇట్లు ఇ వర్ణము, టివర్ణముగూడ బర్యాయమునగొన్నిశబ్దములకు వచ్చునని గ్రహింపవలెను.

టివర్ణము

1	గోయి	గోతులు	గోతులయందు
2	నూయి	నూతులు	నూతులకొఱకు
3	నేయి	నేతులు	నేతిచేత.

గోయి మొదలగు కొన్నిశబ్దములకు ప్రథమాబహు వచనమునందును మిగిలిన యన్నివిభక్తి వచనములందును 'టి' వర్ణమువచ్చుట విశేషము.

సూ : గోయి మున్నగువాని తుదియక్షరమునకు విభక్తి పరంబగునపుడు టివర్ణంబగును.

1	అట్టు	అటిటిని
2	కట్టు	కటుటి
3	మిట్టు	మిటుట.

ఇట్టిశబ్దములలో నొకరేఫము లోపించుట టివర్ణము ఆగమముగావచ్చుటను గ్రహింపవలెను.

సూ : అట్టు మొదలగు శబ్దములకు టివర్ణంబంతాగమమును నొకరేఫమునకు లోపంబగును.

ఈశబ్దములను గమనింపుము.

1	క్రిందు	క్రిందిటిని
2	మీఁదు	మీఁదటిని
3	ముందు	ముందటిని
4	మాపు	మాపటికి
5	అప్పుడు	అప్పటికి,.

వీనిలో టివర్ణము పరమయినపుడు ఉకారము అకార మగుటను గుర్తింపవలెను.

సూ : టివర్ణము పరంబగునపుడు క్రిందు మీదు ముందు మొదలగు శబ్దముల ఉకార మకారమగును.

ప్ర శ్న లు

1 ద్విరుక్తవిభక్తికము లనగేమి ?

2 ఇవర్ణము వేనికివచ్చును ?

3 టివర్ణము తివర్ణము వేనికివచ్చును ?

4 ఎచ్చటి ఉకారమకారముగా మారును ?

అ భ్యా స ము

ఈక్రిందిభాగమునందలి యాద్విరుక్తవిభక్తికములను గుర్తింపుమ

1 నేను మాయూరికిఁబోవుచు మార్గమధ్యమునేటిని దాటితిని

2 మార్గమిప్పటికిని సరిగాలేనందునను కాలిలో గ్రుచ్చుకొన్న ముంటిచేతను మిక్కిలిబాధపడితిని ? తుదకెట్లో యింటికి జేరఁగల్గితిని

9 వ పా ఠ ము

కా ర్థ క ము లు

ఈ వాక్యమును జదువుము

రాముఁడు వాలిని బాణముతోఁ గొట్టెను ఈవాక్యమునందుఁ క్రియయేది ? కొట్టెను ఎవరు ? రాముఁడు ఎవనిని ? వాలిని. దేనితో ? బాణముతో. ఇవన్నియుఁ గ్రియతో సన్వయించి యొక యర్థమును బోధించును ఇట్లు క్రియా

న్వయముగల పదములు కారకములు. ఈకారకము లాఱు అని తెలిసికొనవలయును

1 కర్తృకారకము 2 కర్మకారకము, 3 కరణ కారకము, 4 సంప్రదానకారకము, 5 అపాదానకారకము, 6 అధికరణకారకము

ఈవాక్యములను జదువుము

బాలుఁడు పుస్తకమును జదివెను

ఇందలిఁ క్రియ చదివెను' అనునది ఎవరు? అని ప్రశ్నించినవచ్చు సమాధానమేమి? రాముఁడు ఇది యీ వాక్యమునకర్త క్రియనుద్దేశించి ఎవరు? ఏది? యనుప్రశ్న కు సమాధానముగావచ్చు పదము ప్రథమావిభక్త్యం దుండును ఇదియే ఉక్తార్థము. క్రియావిభక్తిచేఁ జెప్పఁ బడినదనియర్థము ఇదిగాక ప్రథమ సంబోధనమునందును గల్గునుగదా

రామ, రావణ శబ్దము లుచ్చరించిన వెంటనే రాముఁడు రావణుఁడు అను నర్థములు తప్పక స్ఫురించును దీనినే ప్రాతిపదికార్థకమందురు ఈయర్థమునందును ప్రథమావిభక్తివచ్చును

సూ : ప్రథము, ఉక్తార్థమునందును సంబోధనార్థమునందును ప్రాతిపదికార్థమందును వచ్చును.

ఈవాక్యమును జదువుము.

1 రాముఁడు నిన్ను వెళ్ళెను.

2 కృష్ణుఁడు ఒక క్రోసు నడచెను.

మొదటి వాక్యములో గీతపైగల పదము కాలమును దెలియఁజేయుటయు, రెండవవాక్యములో గీతపైగలపదము మార్గమును దెలియఁజేయుటయు గమనింపుము.

కాలమును, మార్గమును దెలియఁజేయుపదములకు ద్రథమవచ్చును. ఇది ద్రథమాకారకము, (కర్తృ) కారకము.

ఈవాక్యమును జదువుము.

బాలుఁడు పారమును జదివెను.

ఇందలి క్రియ 'జదివెను' దేనిని జదివెను? అని ద్రశ్న వేయగావచ్చు సమాధానమేమి? పారమును. అట్టిప్రశ్నకు వచ్చు సమాధానమే కర్మ ఇది ద్వితీయావిభక్తియంచుం దును. (కర్తృకర్మకమున) ఇది ద్వితీయాకారకము. (కర్మ కారము) తృతీయాకారకము (కరణకారము)

ఈవాక్యములను గమనింపుము.

1 రామునిచే రావణుఁడు సంహరింపఁబడెను.

ఇందలి కర్త ఎవరు? రాముఁడు. (కర్తయనఁగాఁబని చేయువాఁడు) ఇచ్చట కర్తృకర్మకమున 'రామునిచే' అని తృతీయవచ్చుటను గమనింపుము.

ఈవాక్యమును జదువుము.

రాముఁడు బాణముచే వాలిని సంహరించెను.

ఈవాక్యమున సంహరించుట కుపకరణమేది? బాణము. ఇదియేకరణము, పనిలో మిక్కిలి యుపయోగించునది. ఈకరణార్థమున 'బాణముచే' అని తృతీయవచ్చినది.

ఈవాక్యమును బరిశీలింపుము.

జ్ఞానముచేత ముక్తిగలుగును.

ఇందు ముక్తిగలుగుటకు హేతువేది? జ్ఞానము. దీని కేవిభక్తి వచ్చినది? తృతీయ.

ఇట్లు హేత్వర్థమున తృతీయవచ్చినది.

ఈవాక్యములను జదువుము.

1 జరాసంధుఁడు రాజులచేఁ గప్పములుగొనియెను.

2 ఈవిషయము నీచేతవింటిని.

3 ఈయర్థము ఆతనిచేత నెఱిఁగితిని.

ఇట్లు కొను మొదలగు ధాతుయోగంబుననుగూడ తృతీయవచ్చును.

సూ : కర్తృకరణ, హేతువులకును, గ్రహ్యాదియోగంబు నను (కొను మొదలగు ధాతుయోగము) చేత, చే, యను తృతీయయగును.

ఈవాక్యములను గమనింపుము.

1 రాముఁడు సీతతోడ నడవికి వెళ్ళెను.

సీతనుగూడి యను నర్థమున సీత 'తో డ' యను తృతీయావిభక్తి ప్రత్యయమువచ్చినది. (ఇదియేసహార్థము)

ఈవాక్యమును జదువుము.

ముఖము చంద్రునితోఁ దుల్యము.

ఈవాక్యమున చంద్రుఁడు చేనికిఁబోలిక? ముఖము నకు. ఇట్లుపమానార్థమున తోడవర్ణకము వచ్చును.

ఈవాక్యమును గమనింపుము,

కృష్ణుఁడు సాందీపునితోడ వేదములు చదివెను.

ఇచ్చట సాందీపునివలన ననియర్థముకదా! శ్రీకృష్ణుఁడు నియమముతో సాందీపునికడ వేదముల నభ్యసించెను. ఇట్లు నియమపూర్వముగ విద్యచెప్పిన వానిని బోధించు పదమునకు (ఆఖరునకు) తోడవర్ణకము వచ్చును.

ఈవాక్యమును జదువుము.

విష్ణుశర్మ రాజపుత్రులతో నిట్లనియె.—ఈవాక్యమున రాజపుత్రులు అనుధాతువునకు అముఖ్యకర్మకదా! ఇట్లు అను చెప్పు మున్నగు ధాతువుల అముఖ్యకర్మకు తోడవర్ణకము వచ్చును.

ఈవాక్యమును పరిశీలింపుము.

రాముఁడు కోలతో రావణుని గూలనేసెను.

ఇందు కూలనేయుటకు కరణమేది? కోల, కరణార్థ
మున తోడవర్ణకము వచ్చును.

సూ : సహార్థతుల్యార్థ యోగమునందును, ఆఖ్యాతకును,
వచ్చార్థాముఖ్యకర్మమునకును, కరణార్థయోగమునను
తోడవర్ణకమువచ్చును. (ఇది తృతీయాకారకము).

ప్ర శ్న లు :

1 కారకమనగేమి?

2 కారకమెన్ని విధములు గలది?

3 పరిధము యెప్పుడు వచ్చును?

4 కర్మార్థమున నేకారకము వచ్చును?

5 తృతీయ యేయేయర్థముల వచ్చునో వివరింపుము

అ భ్యా స ము :

ఈక్రిందివాక్యములలోనివి యేయేకారకములు?

1 కల్యాణకటకమను పట్టణమున భైరవుఁడను వ్యా
ధుఁడు గలఁడు. వాఁడొకనాఁడు వేఁటకయి సింగాణితూపులు
వల, యురులు చిక్కము లోనగుసాధనములు పూని వింధ్యా
టవికిఁ బోయెను.

2 సహార్థమును, తుల్యార్థమును, ఆఖ్యాతర్థమును
వచ్చునట్లు మూఁడువాక్యముల వ్రాయుము.

10 వ పా ఠ ము

కా ర క ము లు

చతుర్థీ కారకముఁ (సంప్రదాన కారకము)

ఈవాక్యమును జదువుము.

బలి వామనునికొఱకు భూమినిచ్చెను.

ఇందిచ్చినది యెవరినుద్దేశించి. వామనుని, అనఁగా దానమునకుద్దేశ్యము వామనుఁడు దీనినే సంప్రదానమని యందురు అట్టిపదమునకుఁ జతుర్థివచ్చును

నూ · సంప్రదానమునఁ జతుర్థీవిభక్తియగును.

ఈవాక్యమును గమనింపుము

పురుషార్థముకొఱకు యత్నింపుము ఇక్కడ దాన మున్నదా! లేదు లేకపోయినను పురుషార్థము ఉద్దేశ్యము ఆఉద్దేశ్యమాత్రమునకే చతుర్థివచ్చినది.

నూ కొన్ని యెడల ఉద్దేశ్యమాత్రమునఁ జతుర్థియగును

గమనిక —ఇట్టిచోట షష్ఠియునగునని గ్రహింపుము

పురుషార్థమునకు యత్నింపుము

పంచమీ కారకము (అపాదాన కారకము)

ఈవాక్యమును జదువుము

1 చైత్రుఁడు రాజ్యమువలన భ్రష్టుఁడయ్యెను

చైత్రుఁడు దేనివలనఁ దొలఁగెను? రాజ్యమువలన

ఇట్లు ఎడఁబాటు దేనివలననో ఆశబ్దమునకును

2 గృహస్థుఁడు దొంగవలన భీతిల్లెను.
ఎవనివలన గృహస్థుడు భయముచెందెను?
దొంగవలన – ఇట్లు ఎవనివలన భయమో యా
శబ్దమునకును,
3 సజ్జనుఁడు పాపమువలన నేవగించెను
దేనివలన నేవగించెను? పాపమువలన
ఇట్లు దీనివలన జుగుప్స (ఏవగింపో) యో ఆశబ్దము
లకును,
4 బాలుఁడు చదువువలన డస్సెను
ఇచ్చట డయ్యుట దేనివలన? చదువువలన
5 ఇట్లు పరాజయము (డయ్యుట) దేనివలననో
దానికిని,
6 వైతాళికుఁడు ధర్మమువలనఁ బరాభుఁడయ్యెను
ఇచ్చట పరాభు ధర్మమువలనఁ గదా
పరిమాదము (పరాభు) దేనివలననో దానికిని
7 కర్షకునివలన ధనంబుగొనియె – ఎవనివలన తీసి
తీసికొనెను? కర్షకునివలన
ఇట్లెవరివలన గ్రహించెనో దానికిని,
8 దేవకివలనఁ గృష్ణుండు జన్మించెను.
ఇట్లు జన్మకారణమునకును,

9 చోరునివలన ధేనువునుగాచెను. ఎవరివలన రక్షించెను? చోరునివలన రక్షణమున కవధియగు శబ్దమునకును

భోగమువలన విరమించెను

పరామము దేనినుండియో దానికిని

కృష్ణుండు తల్లివలన దాగెను.

మఱుఁగుట (అంతర్ధి) యనునది ఎవనివలననో దానికిని, పాపమువలన వారించెను

వారించుటపాపమువలనగావున వారణమున కవధికిని వలన వర్ణకమువచ్చును

నూ. అపాయ భయ జుగుప్సా పరాజయ పరిమాద గ్రహణ భవన, శ్రాణ విరామాంతర్ధి వారణ ములెద్దాననగునో దానికి వలన వర్ణకమగును

ఈపంచమికి షష్ఠిగూడనగునని గ్రహింపుము

ఈవాక్యములను జదువుము

1 రాజుయొక్క సేవకుఁడు

2 నాకుఁ దమ్ముఁడు.

సేవకుఁ డెవని సంబంధి? రాజుయొక్క

ఎవరికిఁ దమ్ముఁడు? నాకు.

ఇట్లు సబంధార్థమున యొక్క, కు షష్ఠియగును

నూ సంబంధార్థమున షష్ఠియగును.

అ ధి క ర ణ కా ర క ము

ఈవాక్యమును జదువుము.

బాలుఁడు చావయందుఁ గూర్చుండెను.

బాలుఁడెచ్చటఁగూర్చుండెను? చావయందు.

ఇటరాముఁడు కూర్చుండుట కాధారమేది?

చావ - ఆధారము=అధికరణము.

ఇట్లధికరణమునకు సప్తమియగు.

సూ : అధికరణమునకు సప్తమియగును.

ఈవాక్యములను గమనింపుము.

1 ఆపుస్తకము దూరమున నున్నది.

2 ఈగ్రంథము సమీపమున నున్నది.

మొదటివాక్యమున దూరమునుబోధించు శబ్దమున కును, రెండవవాక్యమున దగ్గరను బోధించు శబ్దమునకును సప్తమి యగును,

సూ : దూరాంతికార్థముల సప్తమియగును.

ఈవాక్యము చదువుము.

వనమునఁ జెట్లున్నవి. ఇందు వనము ఉకారాంత జడ వాచకముగదా. దీనికి నకారమువచ్చినది.

సూ : ఉకారాంత జడమునకు నవర్ణకంబగును.

ప్రశ్నలు

1 ప్రదానమనగేమి? సంప్రదానార్థమునవచ్చు కారకమేది?

2 ఏంచమి యేయేయర్థములవచ్చును?

3 యొక్క, కు, ఇవియేయర్థమందుఁ గల్గును?

4 అధికరణ మనగేమి?

5 అధికరణార్థమందు వచ్చుకారకమేది?

6 సప్తమి యింకను నేయర్థమందు వచ్చును?

అభ్యాసము

ఈవాక్యములను దగినకారకముంచి పూర్తిచేయుము

1 ——— గోవునిచ్చెను

2 ——— పండుపడెను

3 ——— యుత్నింపవలయు

4 ——— పరాకుపడియెను

5 గ్రంథము ——— ఉన్నది

ఈవాక్యములోని కారకముల దెలుపుము

1 పురాకృత సుకృతమువలనఁ బ్రజ్ఞావంతుడగును ప్రాజ్ఞుఁడు రాజపూజనఁబొందును రాజసమ్మానముచేతఁ బ్రబ్బి మిక్కిలి ప్రకాశించును

2 ఆగ్రామము కోసుదూరమున నున్నది.

3 జనకుఁడు రామునికొఱకుఁ గన్యనిచ్చెను

11 వ పా ర ము

క్రియలు–వివిధరూపములు

క్త్వార్థకరూపములు

రాముఁడు చదివెను. లక్ష్మణుఁడు వినెను.

ఇట రాముఁడు, లక్ష్మణుఁడను వారుచేసిన పనులను దెల్పుచు 'చదివెను' 'వినెను' అను మాటలున్నవి. అవి క్రియాపదములు.

నూ : కర్తచేయుపనిని దెల్పుపదము క్రియ.

వాఁడు వండెను—వాఁడు వండుకొనెను.

పై రెండువాక్యములను గమనింపుము. మొదటిక్రియ యొక్క ఫలమందఱకు వర్తించునట్లున్నది. వాడు అందఱ కొఱకును వండెను.

రెండవవాక్యమున వండుకొనినపదార్థము కర్తకొఱకే వండినట్లు తెలియుచున్నది. అట క్రియాఫలము కర్తకే చెందినది.

అందఱికొఱకు చేయుపనిని దెలుపుక్రియ పరస్మైపదము.

తనకొఱకే చేసికొనుపనిని దెలుపుక్రియ ఆత్మనేపదము.

నూ : క్రియాపదము కర్తకే చెందునది యాత్మనేపదము
అది ఇతరులకును చెందినది పరస్మైపదము.

గమనిక:—ఆత్మనేపదమున 'కొను' అనుధాతువను పర్యుక్తమగును.

రాముఁడు చదివెను. రాముఁడు వానిచే చదివించెను.

ఇట క్రియల రూపములలోని భేదమును నర్థము లందలి భేదమును గమనింపుము.

రెండవక్రియకు 'ఇంచు' అను నామము వచ్చినది. మొదటిదానికిఁ గర్త రాముఁడు (ఒక్కఁడే)

రెండవదానికి కర్తలు ఇద్దరు ఇంచు రాముఁడు ప్రేరేపింపఁగా వాఁడు చదివెను చదివించేను అను క్రియలో చదువుటకుకర్తవాఁడు' ప్రేరణకర్త రాముఁడు

నూ : ప్రేరణార్థమందు క్రియకు 'ఇంచు' చేరును

ఉ : రప్పించెను, కొట్టించెను, చేయించెను, మొదలగునవి.

1 దేవా! రక్షింపవే. 2 దేవా! నామొఱలినవా. 3 నను కావరయ్య.

ప్రార్థనాదులయందు ధాతువునకు అ, ఆ, ఇ, ఈ, ఎ, ఏ, ఓ, అన్న, అమ్మ మొదలగునవిచేరును. ఇవి పర మగునపుడు క్రియలోగలుగుమార్పు గమనింపుము. ఈ క్రియల మొదటిరూపములు.

రక్షింపుము, వినుము, కావుఁడు అని యుండునుగదా ఎ, ఆ, అయ్య యనునవి చేరునపుడు 'ము' అనుదానికి 'పు' ఆదేశమయ్యెను. డు అనుదానికి రు వచ్చెను.

సూ : పార్ధనాద్యర్థకములగు నెడాదులు పరమగునపుడు 'ము, డు' లకు 'వు, రు' లగును. వానివెనుకనుండు 'ఉకారము' 'అకారము' అగును.

బాధింపకుమయ్య పలుకకుఁడయ్య

ఇట్టి వ్యతిరేకమునందుఁ బైసూత్రము వర్తింపదు. ఇట 'వు, రు' లు రావు.

నిను భగవానుఁడు రక్షించెదను. నీమనోరథములు సిద్ధించుతఁ.

నీకష్టములు నశించుఁగాక.

ఆశీస్సు శాపము మొదలగు క్రియలు 'ఆశీరాద్యర్థకములు. వానికి ఎడుఁ, తఁ, అను దృష్టాంతములు, 'కాక' అను కళయుఁజేరును.

సూ : ఆశీరాద్యర్థకము ఎడున్, తఁ, కాక యనునవి యను పర్యుక్తమగును.

బాలుఁడు వేఱుఁవనేలేచి పారములనుజదివి మననము చేసికొనెను.

ఇట లేచి, చదివి, యనునవి క్రియలయ్యును, వాక్య ముముగింపలేదు. 'చేసికొనెను' అను క్రియవలన వాక్యము ముగిసినది. ముగించుక్రియ సమాపకము. ముగింపనిక్రియ అసమాపకము.

సూ : క్రియలు సమాపకాసమాపక భేదముచే రెండు విధములు.

ఇవి చదువుము.

వాడు చదువుచు నిద్రపోయెను. నిద్రపోయిన గురువు వచ్చెను. అతఁడు ఏమెంచుడు. వాఁడు ఉలికిపడిన బాధ కలుగునని స్నేహితుఁడు గురువును బయట విశ్రమింపఁ జేసెను.

ఇట చదువుచు; పోయిన ఏమెంచుఁడు, ఉలికిపడిన, అనునవి క్రియలనసచ్చును. వాక్యమును బూర్తిచేయలేదు. ఇట్టి అసమాపకక్రియలు. వీనిలోని భేదమునుగమనింపుము.

చదువుచుఁ	ఇది చున్నంతము	శత్రర్థకమందును
చదువఁ	చదువగన్, చదువగాన్	తుమున్నర్థకము
చదివినఁ		చేదర్థకము
చదువుడుఁ		ఆనంతర్యార్థకము

'శతృ', 'తుమ్', 'ఆనంతర్య', చే దాద్యర్థకములు ద్రుతప్రకృతికములు. అవి యన్నిక్రియలకు నగును.

వాఁడు వచ్చిన నేను బోవుదును.

రాముఁడు చదువ కృష్ణుఁడు వినెను.

వానలు కురియుఁడు పంటలు పండెను. చేదర్థకమునందును, ఆనంతర్యార్థకమందును, తుమున్నర్థకమునందున నసమాపకక్రియలకుఁ గర్తవేరుగా నుండవచ్చును.

వాఁడు కార్యముచేసి యింటికిఁబోయెను.

రాముఁడరణ్యమునకు వెడలి రాక్షసుల వధించి, సీతనుదెచ్చి యయోధ్యనేలెను.

వెడలి, వధించి, తెచ్చి యను సమాపకక్రియల. కన్నిటికిని రాముఁడే కర్త. ఇట్టివి క్త్వార్థకక్రియలు.

రావణుఁడు హితులమాట వినక సీతను విడువక యుద్ధమునకు వెడదీయక హతుఁడయ్యెను.

వినక, విడువక, వెనుదీయక అనునవి క్త్వార్థక వ్యతిరేకభావమున నున్నవి. ఇవి 'వ్యతిరేకక్త్వార్థక్రియలు' ఈరెండును గళలే.

ప్రశ్నలు :

1 ఆత్మనేపదక్రియ యనఁగానేమి ?

2 పరిసమాప్తార్థకమున ధాక్రియకుఁజేసు నాగమమేమి ?

3 పరిసమాప్యార్థకమున క్రియకుఁగలుగు మార్పేమి ?

4 అపరిసమాప్యార్థకములఁజేసు వర్ణికములేవి ? అందేది కళ, ఏవి దుర్నిరూపకృతికములు ?

5 అసమాపకక్రియలం చేవి దుర్నిరూపకృతికములు ?

6 క్త్వార్థకాసమాపకక్రియలకు కర్తయొక్కఁడని యుదాహరణమిమ్ము.

అభ్యాసము :

దీనియందలి సమాపకాసమాపకముల గుర్తించి యవి యేతరగతికిఁ జెందినవో నిర్ణయింపుము.

రాఘవుఁ డిట్లనుకొనెను. కైకయిట్టికార్యము చేయించినదనసేల? భవిష్యత్తట్లు కాఁదలచియుండ నెవ్వరేమిచేసి

నను మానదుగదా ! ఆతని యిష్టమే జరుగుగాక. నేనడవికి బోవుచు సీతను గొనిపోవ మనసు రాకున్నది. నేనొక్కడనే పోయిన నామెయెట్లోర్వగలదు ?

2 వీనిని ప్రేరణార్థముగా మార్చుము.

రాముడు చదివెను. నీవు చేసితివి. వాఁడు వచ్చెను. అన్నియు తెచ్చెను, ఆ యడవియందు చొచ్చెను.

12 వ పా ర ము

భూతభవిష్యద్వర్తమానకాలములు-తద్ధర్మక్రియలు

రాముఁడు వచ్చెను. నీవుచదివితివి. నేను నిద్రించితిని.

ఇట క్రియలు జరిగిపోయిన కాలముఁ దెలుపుచున్నవి. గతించిన కాలమును దెలుపుక్రియలు భూతార్థక్రియలు.

నేను వ్రాయుచున్నాను. నీవు చూచుచున్నావు. వాడు చదువుచున్నాఁడు.

ఇట క్రియలు జరుగుచున్నవనిని జెప్పుచున్నవి.

జరుగుచున్నకాలమును జెప్పుక్రియలు వర్తమాన క్రియలు.

వాఁడు రాఁగలఁడు. పంటలు పండగలవు.

రాఁబోవు కాలము తెలుపుక్రియలు భవిష్యత్కాల క్రియలు.

ఉమ్మరి ఉండలు చేయును.

సూర్యుఁడు ప్రకాశించును.

ఇట క్రియ కాలమును దెలువుట లేదు. కర్తృయొక్క స్వభావమును లేక ధర్మమును దెల్పుచున్నది. వీనికి తద్ధర్మ క్రియలని పేరు. ఇవి మూఁడుకాలములందును వర్తించును.

ఈతద్ధర్మక్రియ.

వాఁడు వచ్చునా, రాఁడా మొదలగు సంప్రశ్నము నందును,

అదియీపాటికి సిద్ధించును మొదలగు సంభావనము నందును,

దేవుఁడు రక్షించును మొదలగు నాశీరాద్యర్థకము నందును ప్రయోగింపఁబడును.

నేను చదువుదును, మేము చదువుదుము.

నీవు చదువుదువు, మీరు చదువుదురు.

వాఁడు ఆమె అది రాముఁడు	చదువును	వారు అవి రాములు	చదువుదురు

నేను మేము అనునవి కర్తృగాఁగల క్రియలు ఉత్తమ పురుషక్రియలు.

నీవు మీరు అనునవి కర్తృగాఁగల క్రియలు మధ్యమ పురుషక్రియలు.

తక్కినవన్నియుఁ ప్రథమపురుషక్రియలు.

సూ : తానుత్తమము. ఎదిరి మధ్యమము. అన్యత ప్రథమము. క్రియలకు వచనములు రెండు.

కాబట్టి క్రియకు ఒక్కొక్క-కాలమునకు నాలు రూపములు.

ఈదిగువ 'చదువు' ధాతువురూపములీయఁబడుచున్నవి.

		ఏ.	బ.
భూతకాలము	ఉ॥	చదివితిని	చదివితిమి
	మ॥	చదివితివి	చదివితిరి
	ప్ర॥	చదివెను	చదివిరి
వర్తమానకాలము	ఉ॥	చదువుచున్నాను	చదువుచున్నాము
	మ॥	చదువుచున్నావు	చదువుచున్నారు
	ప్ర॥	చదువుచున్నాఁడు	చదువుచున్నారు
భవిష్యత్కాలము	ఉ॥	చదువఁగలను	చదువఁగలము
	మ॥	చదువఁగలవు	చదువఁగలరు
	ప్ర॥	చదువఁగలఁడు	చదువఁగలరు
తద్ధర్మక్రియ	ఉ॥	చదువుదును	చదువుదుము
	మ॥	చదువుదువు	చదువుదురు
	ప్ర॥	చదువును	చదువుదురు

ఇట నన్నిటను ఉత్తమవురుషైక వచనములును, భూతకాలతద్ధర్మకాలములలోఁ బ్రథమపురుషైక వచనములును దుర్లభప్రకృతికములగుటగమనింపుము. తక్కినరూపములన్నియుఁ గళలే.

దీనికి 'ఆమె' అనునది కర్తగానున్నపుఁడు (మహతీ వాచకము) 'చిలుక' కర్తగా నున్నపుడు ప్రథమపురుషము లోని మార్పుల గమనింపుము.

భూత.	ఆమె చదివెను	వారు చదివిరి
	చిలుక చదివెను	చిలుకలు చదివెను
వర్త.	ఆమె చదువుచున్నది	వారు చదువుచున్నారు
	చిలుక చదువుచున్నది	చిలుకలు చదువుచున్నవి
భవి.	ఆమె చదువఁగలదు	వారు చదువఁగలరు
	చిలుక చదువఁగలదు	చిలుకలు చదువఁగలవు
తద్ధ.	ఆమె చదువును	వారు చదువుదురు
	చిలుక చదువును	చిలుకలు చదువును

అనుగుణంగలవాని గమనించి యందలిమార్పుగుర్తింపుము. సాధారణముగాఁ క్రియలన్నిటియందు నీవిధముగనే భావింపవలయును.

ప్రశ్నలు :

1 కాలము లెన్నివిధములు?

2 తద్ధర్మక్రియ యనఁగా నేమి? అది వేనియందు వర్తించును?

3 పురుషము లెన్ని? అవి యేవి?

4 ప్రథమ పురుషకు కర్తయెవరు?

అభ్యాసము :

1 ఈదిగున సమాపకక్రియల నిరూపించి యవి యే తరగతికిఁ జెందునో నిర్ణయింపుము.

నీవు రావచ్చును. పోవచ్చును. నేనిదే చెప్పుచున్నాను. మోసముచేసిన నష్టపడఁగలవు. నేను కనిపెట్టుదును. నీవు పెక్కుసార్లు చేసితివి. అయిన నూరగొంటిని. ఇంకనుబరీక్షింప దలచుచున్నాను. కొన్నాళ్ళూరకుందును.

2 తెచ్చు, వచ్చు, ధాతువులకు అన్నికాలములందును రూపములు వ్రాయుము.

3 మహత్తులకు, అమహత్తులకు, మహతీవాచకము నకునుఁ బ్రథమపురుషమున గలుగుమార్పుల నిరూపింపుము.

13 వ పా ఠ ము

సముచ్చయములు – సింహావలోకనము

రెండుపదములఁగాని రెండువాక్యములఁగాని కలుపుటకుపయోగపడు నవ్యయములు సముచ్చయములని క్రింది తరగతియందు నేర్చియుంటిరి.

ఇవి చదువుఁడు.

నీవును రాముడును నటకుబొండు.

అటకుఁ బోవలసినది 'నీవును రాముఁడును'

వీనిని విడదీసిన (1) నీవటకుఁబొమ్ము (2) రాముఁడటకు పోవలెను. ఈవిధముగా రెండువాక్యములగును. ఇట్టి యసౌకర్యము తగ్గించుటకే సముచ్చయము లవసరము.

ఈసమయమున 'నింగ్లీషు' సాంప్రదాయమును ఒట్టి కొందఱు సీవును మఱియు రాముఁడును నటకుఁబొందు; అని వ్రాయుదురు. అది సరియైన తెలుఁగుకాదు వ్యాకరణదుష్ట ముకాకపోయినను వినుటకినుజదువుటకునుగూడ బాగుండదు. అట్టియెడ 'నీవు మఱియు రాముఁడుఅనివ్రాసినబాగుండదు.

'ను' అను సముచ్చయమున్నతరువాత మఱియు అను నది పునరుక్తియేకదా!

'ను' అనుసముచ్చయము లేకపోయినచో దానిస్థాన మున మఱియుఁ బెట్టుటకూడ తప్పు.

ఎందుచేతనన నట మఱియునని వేయుట తెలుఁగునుడి కారమునకు బాగుండదు. పైగా 'ను' వంటి చిన్న వ్రత్యయ ముతో సరిపోవుచుండ 'మఱియు' అని పెట్టుట యసమర్థతను జాటుట. భాషయందము చెడగొట్టుట.

'నీవును హరియు నామెయు సీతయురండు. పైవాక్య మున నుకారాగమముచివర 'ను' అనునది చేరుటయుఁ దక్కిన యన్నిటికి ననఁగా ఉకారమునువిడచి తక్కిన యంతములు గలవానికి 'యు' చేరుటయు గమనింపుఁడు.

ఇట్టి 'ను' 'యు' అనునవ్యయములు పదములఁ గలిపి చెప్పుటకే యుపయోగించును.

రాముఁడు వీరుఁడు కాఁబట్టిరావణునిజయింపఁగల్గెను. సీత పతివ్రత కావున రావణుని యంతటివానిని ధిక్కరింప

గల్గెను. విభీషణుఁడు శరణుజొచ్చెను. గనుక నతనికి లంకా రాజ్యమిచ్చెను. రాముఁడాశ్రితపక్షపాతి కావ మనమతని సేవింపవలెను. మూర్ఖుఁడు చెప్పి నప్పటికిని వినును గాని యాచరింపడు. అట్టివాఁడు జ్ఞానమెన్నటికైన వచ్చునో, లేదో! ఇట ప్రతివాక్యమును రెండువాక్యముల కలయిక. వానిని కలుపు పదముల యందుగున 'గీత' గల పదముల గమనింపుము.

కాఁబట్టి కావునన్, కనుక, కానఁ. కాని మొదలగు నవి వాక్యములు గలుపుట కుపయోగించును.

ఈ సముచ్చయములందు 'యు', 'ను'. కావున మొదలగువాని చివర నకారముండుట గమనింపుము. కాఁబట్టి, కాని మొదలగునవి కళలు.

నూ : పదవాక్యసముచ్చయము లన్నియు నవ్యయములు,

నూ : కావున పరిభృతులు చుట్టుపక్కలకములు, కాబట్టి మొదలగునవి కళలు.

గమనిక : ఈసముచ్చయముల వలన రచన యెంత యందము హెచ్చునో వాని చివర దుర్లభకార్యములఁ దప్పు చేయుటవలన నంత యందము తగ్గి వాక్యము చెడిపోవును. కాబట్టి విద్యార్థులు సముచ్చయ ప్రయోగముల శ్రద్ధవహింప వలయును.

ప్ర శ్న లు :

1 సముచ్చయ మనఁగా నేమి ?

2 సముచ్చయము లెన్ని విధములు ? అవియేవి ?

3 సముచ్చయములలో ద్రుతప్రకృతికము నపుంసకమును గళపును నుదాహరణమిమ్ము ?

అ భ్యా స ము

ఈక్రిందివానిలోని సముచ్చయముల గుర్తించి యవి కళలో ద్రుతవికృతికములో వ్రాయుము

1 భారతము పంచమ వేదముకాఁబట్టి దానిని భక్తి శ్రద్ధలతో జదువవలెను.

2 అంమ ధర్మాత్ముల చరిత్రము కలదు కావున గౌరవింపఁదగినది

3 విద్యార్థి జ్ఞానమభిలషించును గాన నట్టిది వఱింప దగినది

4 రాత్రి, బగలు నను భేదము లేకయే దాని జదువవచ్చును. కనుక ప్రతి విద్యార్థియుఁ జదువవలెను

5 అట్లుచెప్పదుగాని యువవిత్రుఁడై భారతమును చదువ గూడదు దానిని చదువుట లేక వినుట మంచిది

6 సముచ్చయముల నుపయోగించుచు నాల్గువాక్య ములు వ్రాయుము ?

7 ఈవాక్యముల సముచ్చయము లచే గలుపుము ?

1 రాముఁడు వనమునకు బోయెను సీత వనమునకుఁ బోయెను

2 రావణుఁడు సీతనెత్తుకొనిపోయెను రాముఁడతని సంహరించెను

3 రాముఁడు ధర్మాత్ముఁడు అతని సేవింపుము

14 వ పా ఠ ము

సమాసములు

తత్పురుష, కర్మధారయ, ద్విగువులు

ఒకదానితోనొకటి యన్వయించుటకు యోగ్యములగు పదముల విభక్తి ప్రత్యయములోపించి, యేకపదమగుట సమాసమని మీరు కిందితరగతిలో నేర్చుకొనియున్నారు రామునిబాణము, కఱకుటమ్ము మొదలగునవి సమాసములు

రామునియొక్కబాణము కఱకగుఅమ్ము. ఇట్లు సమాసముయొక్క యర్థమును వివరించు వాక్యమునకు విగ్రహమనిపేరు

నీలోత్పలము రాజసేవకుఁడు. తటాకోదకము.

1 ఇవి కేవల సంస్కృతశబ్దముల సమాసములు కావున నివి సిద్ధసమాసములు.

2 సరసము + వచనము = సరసపువచనము

రాజు + ఆజ్ఞ = రాజునాజ్ఞ

ఇవి తత్సమపదముల సమాసముకావున సాధ్య సమాసములు

3 చెఱువునీరు తమ్మిచూలి ఇవన్నియు నచ్చ తెలుఁగుపదములే కావున అచ్చతెలుగుశబ్దముల సమాస ములు ఆచ్చికసమాసములు.

4 సింగపుఁబిల్ల సిరివల్లభుఁడు సమాసములోని యొకపదము తత్సమముగను రెండవది తెలుఁగుపదముగా నున్నది గావున నిది మిశ్రమసమాసము.

గమనిక —ఈభేదములునాల్గును శబ్దములకలయికను బట్టి యేర్పడిన భేదములని గ్రహింపవలెను

కేవల సంస్కృతపదము తెలుఁగుపదమును నెప్పుడును సమసింపవు కావున అల్పసిరి, శుష్కదండుగ శుద్ధతప్పు, అనేకమంది మొదలగుపదములను బ్రయోగింపరాదు

జీవగఱ్ఱ, దినవెచ్చము మున్నగువానిని మహాకవులు గొందరు వాడిరి

సూ సమాసములు సిద్ధము, సాధ్యము, ఆచ్చికము మిశ్రమము అని నాల్గువిధములు

తద్ధర్మము

ఈవాక్యమును జదువుము.

రాజభటుఁడు గొలువువ్రవేశించెను ఇందు ప్రవేశించెను క్రియాపదము ప్రవేశించినదెవరు ? భటుఁడు అనఁగా క్రియతో నన్వయించువాఁడు భటుడుకాని రాజుకాడు కావున నిది ఉత్తరపదార్థము ప్రధానముఁగలది రాజ

పదము భటునితోడను భటుఁడనుపదము క్రియతోను నన్వయించును ఇట్లుత్తరపదార్థ ప్రధానమయినది తత్పురుష

ద్వితీయమొదలగు విభక్తి ప్రత్యయము చివరగల పదములు పైపదములతో సమసింపఁగా నాయాతత్పురుషములగును

దుఃఖాతీతుఁడు = దుఃఖమును అతిక్రమించిన వాఁడు మొదటిపదము ద్వితీయావిభక్తి కలిగియుండుటచేత నిది ద్వితీయాతత్పురుష

కావిశాల్పు తేనెదిండి రాజాశ్రితుఁడు మున్నగునవి ఇట్లే మగిలినవి

తృతీయాతత్పురుష రాజతుల్యుఁడు వాక్కులహము కత్తివఱకు, విద్యానిపుణుడు

చతుర్థీతత్పురుష. భూతబలి దేవరమేలు. గోహితము

పంచమీతత్పురుష. చోరభయము. వృక్షపతితుఁడు పాముభయము (పామువలనవెఱపు)

షష్ఠీతత్పురుష రాజసేవకుఁడు అలకాపరి పశుసంపద తేటిపిల్ల.

సప్తమీమాటనేర్పరి దానశౌండుఁడు చెరువునీరు

గమనిక —ఇందు మొదటిపదము, రెండవపదము నొకేవిభక్తిలోనుండును కావున దీనికి వ్యధికరణసమాస

మనిపేరు. (సమాసములోనిపదములు వేర్వేఱువిభక్తులలో నుండునది వ్యధికరణము)

కర్మధారయము

ఈపదములను గమనింపుము.

1 చిగురుటాకు, నీలోత్పలము, తెల్లతామర, వీనిలో మొదటిపదములు విశేషణములు. తర్వాతపదములు విశేష్యములు. ఇట్లు విశేషణవిశేష్యములకగుసమాసము కర్మధారయము.

దీనినే సమానాధికరణ సమాసమనియందురు (సమాసములోని పదములొకే విభక్తియందుండునది)

సూ : విశేషణము విశేష్యముతో సమసించునది కర్మధారయము.

1 నల్లకలువ తెల్లతామర మహారాజు	విశేషణ పూర్వపదకర్మధారయము. ముందుపదము విశేషణము రెండవపదము విశేష్యము.
2 తమ్మిగుట్టలు చిలుకమొకరి వంచకవృద్ధుడు	విశేష్యపూర్వపదకర్మధారయలేక విశేషణోత్తర పద కర్మధారయ.
3 పండితకవి=పండితుడు కవియు, ఎత్తువల్లము=ఎత్తునువల్లమునైనది.	విశేషణోభయ పదకర్మధారయము. ఇచ్చట రెండుపదములును విశేషణములే.

4 జంటిమోవి
ఘనశ్యాముఁడు
} ఉపమాన పూర్వపదకర్మ
ధారయము

5 తనులత
మోముదమ్మి
ముఖాంబుజము.
} ఉపమానోత్తరపద
కర్మధారయము

6 హిమవత్పర్వతము
గోదావరీనది
కొబ్బరిచెట్టు
} సంభావనాపూర్వపద
కర్మధారయము

7 సంసారసముద్రము
జ్ఞానదీపము
విద్యాధనము
} అవధారణాపూర్వపద
కర్మధారయము
} దీనికేరూపకసమాసమనిపేరు

మధ్యమపదలోపిసమాసము

8 జవ్వాదిసెట్టి=జవ్వాదిఅమ్ముసెట్టి
గాజులసెట్టి=గాజులుఅమ్ముసెట్టి
పాలగొల్ల=పాలనమ్ముగొల్ల
} మధ్యమ పద
లోపి సమా
సము.

ద్విగుసమాసము

సంఖ్యావాచక విశేషణము పూర్వమందున్న కర్మ
ధారయము ద్విగుసమాసము.

పంచపాండవులు, త్రిమూర్తులు, నలుదెసలు.

వీనిని జదువుము.

పంచవటి=ఐదుమట్టిచెట్ల సమాహారము.

త్రిలోకి=మూఁడులోకముల సమాహారము.

దీనినిసమాహార ద్విగువందురు. ఇది ఏకవచనమున నుండును.

సంస్కృతసమాహారద్విగువు ఏకవచనాంతము బహుళముగానగును.

పంచనదము సప్తాశ్వము.

ఇరువాగు, ఇరువాగులు, నలుఁగడ, నలుగడలు.

ఇట్లు ఆచ్చికద్విగువులు బహుళముగా నేకవచనము లగును

వీనిని గమనింపుము.

ముజ్జగము, ముజ్జగములు ముల్లోకములు.

మిశ్రమద్విగువులు బహువచనాంతములుగాఁ దఱుచుగా నుండును.

ప్ర శ్న లు :

1 సమాసమనఁ జేమి?

2 ఎట్టిది విగ్రహవాక్యము?

3 శబ్దములకలయికనుబట్టి సమాసమెన్ని విధములు?

4 తత్పురుషము లక్షణమేమి?

5 వ్యధికరణ సమానాధికరణముల భేదమును దెలుపుము.

6 ద్విగువును వివరించునది.

అభ్యాసము :

ఈక్రిందివి యేసమాసములు?

1 చరణకమలములు
2 తెల్లగుఱ్ఱము
3 ముమ్మాఱు
4 శీఘ్రోష్ణము
5 సంసారసాగరము
6 చతుర్వేదములు
7 కస్తూరిమృగము
8 సప్తమగోదావరము

2 తత్పురుష కర్మధారయ ద్విగుసమాసములను గల్పించి వానితో రెండేసివాక్యములను వ్రాయుము

15 వ పాఠము

బహువ్రీహి, ద్వంద్వములు

ఈపదములను గమనింపుము

1 శీత కిరణుఁడు
2 ముక్కంటి
3 దివ్యసుందర విగ్రహుఁడు
4 అలరువిల్తుఁడు

శీతకిరణుఁడు = చల్లనికిరణములు కలవాఁడు ఇందలి సమాసమునందలి పదములేవి? శీత. కిరణ ఈ రెండుపద

ముల యర్థమునుగూడనిచ్చటఁ బ్రధానముకాదు. చల్లనికిర
ణములు కలవాఁడెవఁడో, వాఁడు ప్రధానుడు. ఈకిరణములు
కలవాఁడు అన్యపదార్థము. ఇట్లే బహువ్రీహిసమాస మెప్ప
డును అన్యపదార్థము ప్రధానముగాఁగలది. ఈసమాసమున
కర్థము చెప్పునపుడు సాధారణముగా 'కలవాఁడు' 'కలది'
అనుమాటలు చిట్టచివర చేరుచుండును.

సూ : బహువ్రీహి అన్యపదార్థ ప్రధానము.

ఇందురెఁటికంటె నెక్కుడు పదములు గూడ నుండ
వచ్చును.

దివ్యసుందర విగ్రహుఁడు. పీనవిశాలోరస్కుఁడు.
రక్తవిశాల నేత్రుఁడు.

ఈసమాసము చాలావిధములుగా నున్నది.

1 పీతాంబరుఁడు=పచ్చనిబట్టకలవాఁడు. విశేషణ పూ
ర్వపదబహువ్రీహి.

2 ప్రాప్తానందుఁడు=ఆనందమెవనిని బొందునో వాఁడు-
ద్వితీయాబహువ్రీహి.

3 ఉపాత్తవిద్యుఁడు=ఎవనిచే విద్య పొందబడినదో
వాఁడు-తృతీయాబహువ్రీహి.

4 ప్రదత్తశరుఁడు = ఎవనికొఱకు బాణము లివ్వఁబడి
నవోవాఁడు-చతుర్థీబహువ్రీహి.

5 నిర్గతధనుఁడు = ఎవనినుండి ధనము తొలఁగినదో
వాఁడు-పంచమీ।

6 సుందర దేహుఁడు = ఎవని దేహము సుందర మో వా డు-షష్ఠీ॥

7 శూరపురుషము=దేనియందు శూరులగు పురుషులు గలరో అది-స ప్తమీ॥

8 చక్రపాణి = చక్రము హ స్తమునందుగలవాఁడు-వ్యధికరణబహువ్రీహి.

దీనియందు సమాసములోని రెండుపదములు భిన్న విభక్తులలో నుండుట గమనింపవలయును

9 పద్మనేత్రుఁడు=పద్మమువంటి నేత్రములుగలవా డు -ఉపమానబహువ్రీహి

ద్వంద్వ సమాసము

సీతారాములు అరణ్యమున కేగిరి. ఈవాక్యము నం దలి వేగిరి' అను క్రియాపదము దీనికో నేన్వయించు కర్తృ పదములెవ్వి? సీతయు రాముఁడును, ఈరీతిగా నన్ని పదముల యర్థము ప్రధానముగాఁగల సమాసము ద్వంద్వసమాసము నూ ద్వంద్వముభయపదార్థ ప్రధానము.

1 రామలక్ష్మణులు= ఇతరేతర ద్విపదద్వంద్వము-(దీనికిచివర బహువచనముండును)

2 సీతారామ లక్ష్మణులు = ఇతరేతర బహుపద ద్వంద్వము

3 సుఖదుఃము=సుఖదుఃఖములసమాహారము-ద్విపద సమాహారద్వంద్వము. దీని కనేకముండును.

4 హ స్త్యశ్వరథపాధాతము=బహుపదసమాహారము

కూరగాయలు, కూడుగుడ్డలు, అన్నదమ్ములు, ఇని అచ్చికద్వంద్వములు. వీనిలో మొదటిపదము స్త్రీరసమై యుండుట, గమనింపదగినది.

వీనిని గమనింపుము.

చేపు మాపు. రాక పోక.

ఇట్టియాచ్చికద్వంద్వములేక వచనమునఁగూడనుండును

ప్ర శ్న లు :

1 బహువ్రీహిని నేపదార్థము పరిధానము?
2 వానిభేదములను విశదముచేయుము?
3 ద్వంద్వసమాసము ఎన్ని భేదములుగలది?
4 సమాహారద్వంద్వమున నేవిధక్రియయుండును?

అ భ్యా స ము

1 కృశోదరి, వాలుఁగండి, ముక్కంటి, మహాయశస్కుఁడు. జనసీజనకులు, మంచిచెడ్డలు, కూడుగుడ్డ, కమలనాభుఁడు.

2 చతుర్థీ, పంచమీ, సప్తమీ బహువ్రీహిపదములను. సమాహార ద్వంద్వమును రెంటిని నుపయోగించి 5 వాక్యములను వ్రాయుము.

16 వ పా ఠ ము

సంధి, సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధిసంధులు.

అ. దీని ఉచ్చారణస్థానమేది? కంఠము.

ఆ. దీనికి ఉచ్చారణస్థానమేది? దీనికిని కంఠమే.

ఈరెండచ్చులకును నుచ్చారణ స్థానము సమానమగు టచేత నివి రెండును నొకదానికొకటి సవర్ణములు

నూ : ఇట్లే ఇ, ఈ, ఈరెంటికిని నుచ్చారణస్థానము తాలు వులుగదా? కావున నీరెండును సవర్ణములు.

ఉ, ఊ, వీనికి నోష్ఠములుచ్చారణస్థానమని తెలిసికొని యున్నావు గావున నివిరెండును నొకదానికొకటి సవర్ణములు.

ఋు, ౠూ, ఇవి మూర్ధన్యములు గాన నివి సవర్ణములు.

నూ : ఏ యచ్చుల కుచ్చారణస్థాన మొకటే యైయుండునో యవి సవర్ణములని గ్రహింపుము.

సవర్ణదీర్ఘసంధి

ఈవాక్యములను జదువుము.

1 ధైర్య + అరి = ధైర్యారి.

2 విద్యా + ఆలయము = దేవాలయము.

3 విద్యా + అధికుఁడు = విద్యాధికుఁడు.

4 ప్రజా + ఆశయము = ప్రజాశయము.

వీనిలో మొదటిపదముల తుదియక్షరములేవి? అ, ఆ, కారములు. తర్వాతిపదముల మొదటియక్షరములేవి? అ, ఆ, కారములు. ఈపదములుకలిసినపుడు వచ్చినమార్పేమి? వాని దీర్ఘాక్షరమగు ఆకారమువచ్చినదికదా! ఇట్లు అయక్షరములకు అవిగాని వానిదీర్ఘములుగాని పరమగుచో వానిదీర్ఘాక్షరమువచ్చుట సవర్ణదీర్ఘసంధియని గ్రహింపుము.

ఈవాక్యములను గమనింపుము.

1 కవి + ఇంద్రుఁడు = కవీంద్రుఁడు.

2 భూమి + ఈశుఁడు = భూమీశుడు.

3 మహీ + ఇంద్రుఁడు = మహీంద్రుఁడు.

4 గౌరీ + ఈశ్వరుఁడు = గౌరీశ్వరుఁడు.

వీనిలో మొదటిపదములలో ఇ, ఈ, లకు, తర్వాతి పదముల మొదటియక్షరములవియే పరమగుటచే వానిదీర్ఘమగు ఈకారమువచ్చినదని గ్రహింపుము.

ఇదేవిధముగా.

1 గురు + ఉపదేశము = గురూపదేశము

2 పృదు + ఉరువు = పృథూరువు

3 చమూ + ఉదయము = చమూదయము

4 వధూ + ఊహ = వధూహ

పైవానిలో మొదటిపదముల తుదియక్షరములు ఉ ఊలు గదా! వానికి నాయక్షరములే పరమగుటచే వాని దీర్ఘమా దేశముగావచ్చినదని గ్రహింపవలెను

వీనిని జదువుము

పితృ + ఋణము

హోతృ + ఋకారము

ఈపదములలో ఋ ౠ కారములకు ఋకార మా దేశమగుటను గుర్తింపుము

దీనిని గమనింపుము

హోతృ + ౠకారము = హోత్రృకారము ఇచ్చటి విశేషమును గమనింపుము ఋ ౠకారములు రెండును విశేషించి సవర్ణములు ౠకారము సంస్కృతమున లేదు కావున ఋకారమే యిచ్చటనే కాదేశమయి వచ్చును

నూ : అ ఇ, ఉ ఋ ఌ వర్ణములకవేయచ్చులు పరమగుచో

వాని దీర్ఘమేకాదేశమగును

గుణసంధి

1 దేవ + ఇంద్రుఁడు = దేవేంద్రుఁడు

2 ధన + ఈశ్వరుఁడు = ధనేశ్వరుఁడు

3 (మహత్ + ఇంద్రుడు) మహా + ఇంద్రుడు = మహేంద్రుడు

4 రమా + ఈశుఁడు = రమేశుఁడు

ఇందలిమార్పును గమనింపుము.

ఆ, ఆ తొలివదముచివర, అ, ఆ, లకు ఇ, ఈ, లు పరమయినపుడు (ఏ) ఆదేశముగా వచ్చినది.

ఇట్లే.

1 సూర్య + ఉదయము=సూర్యోదయము

2 సముద్ర + ఊర్మి=సముద్రోర్మి

3 గంగా + ఉదకము=గంగోదకము

4 కృష్ణా + ఊర్మి=కృష్ణోర్మి.

ఇచ్చట అ. ఆ, లకు. ఉ, ఊ, లు పరమగునపుడు (ఓ) కారమువచ్చినది.

ఇదేవిధముగా.

బ్రహ్మ + ఋషి=బ్రహ్మర్షి

రమా + ఋద్ధి=రమర్ధి

ఇందు అ, ఆ, లకు ఋకారము పరమగుచో 'అర్' వచ్చినది.

దీనినే గుణసంధి యందురు.

సూ : అ, ఎ, ఒ వీనికి గుణమనిపేరు

సూ : అకార, ఆకారములకు, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, (హ్రస్వములైనను దీర్ఘములైనను) లు పరమగుచో గ్రమముగా ఏ, ఓ, అర్, ఆదేశమగును.

వృద్ధిసంధి

1 కృష్ణ + ఏకత్వము = కృష్ణైకత్వము

2 ప్రథమా + ఏకవచనము = ప్రథమైకవచనము

3 అష్ట + ఐశ్వర్యములు = అష్టైశ్వర్యములు

4 పంజా + ఐక్యము = పంజైక్యము

5 దివ + ఓకసులు = దివ్యౌకసులు

6 గంగా + ఓఘము = గంగౌఘము

7 దేవ + ఔన్నత్యము = దేవౌన్నత్యము

8 విద్యా + ఔత్కర్ష్యము = విద్యౌత్కర్ష్యము

అ, ఆ, లకు ఏ, ఐ ఓ, ఔలు పరమగుచో ఐ ఔలు ఆదేశముగా వచ్చుటను గమనింపవలయును ఇదివృద్ధి సంధి

సూ : ఆ, ఐ, ఔ, లకు వృద్ధియనిపేరు

సూ : అ, ఆ లకు ఏఐ, ఓ ఔ, లు పరమగుచో ఐ ఔ, లు ఆదేశమగును

అక్ష + ఔహిని = అక్షౌహిని

ఇచ్చట-వృద్ధివచ్చుట విశేషము.

ప్రశ్నలు

1 సవర్ణము అనగేమి ?

2 అ, ఇ, ఉ ఋ-వీనికి సవర్ణము లేవి ?

అభ్యాసము :

1 ఈక్రిందివానిలోని వేసంధులో సహేతుకముగఁ జెల్పుము.

1 ఇక్కడపు నీరాక శుభోదర్కము

2 వీధర్మమును శరణాగత రక్షణముతోసరిరావు.

3 వినోదార్థమొక కథను జెప్పెదను.

4 రాక్షసుఁడును, దివౌకసులకును యుద్ధముజరిగెను.

5 కౌరవపాండవసైన్యము ఎదుఁనెన్మిదక్షౌహిణులు.

2 గుణ, సవర్ణదీర్ఘ, వృద్ధిసంధివచ్చుపదముల నుపయోగించి యాఱు వాక్యములను వ్రాయుము.

3 ఈక్రిందివానిని గమనింపుము.

1 ధన + అగారము

2 ధన + ఔత్కంఠ్యము

3 గుణ + ఉత్తరుఁడు

4 సప్త + ఋషులు

17 పాఠము

తెలుఁగుసంధులు

అచ్సంధి

బాలుఁడు + అతఁడు = బాలుఁడతఁడు

పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు

ఏమి + అది = ఏమది.

మొదటి పదముల తుదినున్న యక్షరములు ఉ, అ, ఇకారములు. ఆ పదములు గలిపినపుడేమి మార్పుకలిగెను?

వెనుకటి పదములోని తుదియచ్చుపోయి తర్వాతిపదము లోని మొదటియచ్చు ఆరెండచ్చులకును ఏకాదేశమయినది కదా! సంధికలిసినపుడు మొదటిపదములోని తుదియచ్చు పోవును. పైపదము మొదటియచ్చు అక్కడజేరును. తెలుఁగుభాషలో అ, ఇ, ఉ, కారములకు సంధియగును గాని మిగిలిన యచ్చులకు సంధిరాదు. అవి గమనింప వలయును.

సూ : పూర్వపదస్వరంబులకుఁ బరస్వరంబేకాదేశంబగుట సంధియనఁబడును.

అకారసంధి

ఈపదములను గమనింపుము.

1 రామ + అన్న
2 సీత + అమ్మ
3 నన్న + అయ్య
4 చింత + ఆకు.

శ్లేష్మశాబోధకములగు అన్న, అమ్మ, అయ్య మొదలగుశబ్దములును ఆకు, మున్నగునవియుఁ బరమగునపుడు అకారమునకు సంధినిత్యముగావచ్చును.

గమనిక:—అమ్మ మొదలగుశబ్దములు పరములగునపుడు అకారమునకేకాక యన్నియచ్చులకును సంధినిత్యమని గ్రహింపవలెను.

లక్ష్మి + అమ్మ = లక్ష్మమ్మ

ఈపదములను గసనింపుము.

1 మేన + అల్లుఁడు = మేనల్లుఁడు, మేనయల్లుడు

2 చొచ్చిన + ఇల్లు = చొచ్చినిల్లు; చొచ్చినయిల్లు

ఇచ్చట సంధి వైకల్పికముగా వచ్చినది మేన మొదలగుశబ్దముల అకారమున కచ్చుపరమయినవుడు సంధి వికల్పముగా వచ్చును.

1 అత్త + ఈమె = అత్తయీమె

2 దూత + ఇతఁడు = దూతయితఁడు

3 బాలుఁడ + ఇటు రమ్ము = బాలుఁడయిటురమ్ము

ఇందు మొదటిది స్త్రీవాచకము రెండవది తన్సమము మూఁడవది సంబోధనాంతము స్త్రీవాచక తత్సమ సంబోధనాంతముల అకారమునకు సంధిరాదు.

ఈవిధముగ అకారసంధి పలువిధములుగా వచ్చును గాన నిది బహుళము

నూ అత్తునకు సంధిబహుళముగా నగును

వెల + ఆలు = వెలయాలు బహుళమని చెప్పుటచేత నే యిచ్చట సంధిరాలేదు

సంధిరానిచోట యడాగమము వచ్చుటను గమనింపుము

నూ సంధిలేనిచోట స్వరమునకుఁ బరమయిన స్వరమునకు యడాగమంబగును

ఇకారసంధి

ఏమి + అయ్య = ఏమయ్య; ఏమియయ్య
మఱి + ఒండు = మఱొండు; మఱియొండు
హరికిన్ + ఇచ్చెను = హరికిచ్చెను; హరికినిచ్చెను
అది + ఏది = అదేది; అదియేది

ఇవి ఏమి మొదలగు శబ్దములు. వీనిలోని ఇకారమున కచ్చుపరమయినపుడు సంధివైకల్పికము గావచ్చును. ఏమి, మఱి కిన్ (షష్ఠీప్రత్యయము) అది అవి, ఇది, ఇవి, ఏది, ఏవి ఇట్టిపోలికగల పదములను ఏమ్యాదులని గ్రహింపుము.

సూ : ఏమ్యాదుల ఇకారమునకు సంధివైకల్పికముగా నగును.

వీనిని జదువుము.

1 వచ్చిరి + అక్కడన = వచ్చిరక్కడన; వచ్చిరియక్కడన
చేసితిమి + ఆపనిని = చేసితిమాపనిని; చేసితిమియాపనిని.

ఇందు మొదటివరుసలోని మొదటిపదము ప్రథమపురుషము. రెండవవరుసలోనిది ఉత్తమపురుషము వీని యికారమునకు సంధివికల్పముగా వచ్చినది.

సూ : ప్రథమమోత్తమపురుషక్రియలలోని ఇకారమునకు సంధివైకల్పికముగా నగును.

1 సేవించితివి + అచ్యుతుని = సేవించితి వచ్యుతుని
2 పోషించితి + అనిని = పోషించితనిని

3 పూజించితిరి + అగజాకాంతున్ = పూజింతురగ
జాకాంతుని.

ఈక్రియలు మధ్యమపురుషక్రియలు ఇందలి ఇకార
మునకు సంధి నిత్యముగా వచ్చినది

సూ . మధ్యమపురుషక్రియలయం దికారమునకు సంధి నిత్య
ముగా నగును.

గమనిక —ప్రథమోత్తమపురుషక్రియలలోని ఇకా
రమునకు సంధివికల్పమనియు మధ్యమపురుష క్రియలలోని
ఇకారమునకు సంధి నిత్యమనియు గ్రహింపవలెను

వచ్చి + ఉన్నాఁడు = వచ్చియున్నాఁడు
చూచి + ఏగెను = చూచియేగెను

వీనిలో మొదటిపదములు క్త్వార్థకములుకదా! ఇచ్చటి
ఇకారమునకు సంధిరాదు.

సూ క్త్వార్థకంబయిన ఇకారమునకు సంధిరాదు

ఉకారసంధి

1 రాముఁడు + ఈతఁడు = రాముఁడీతఁడు
2 ధనము + ఇచ్చెను = ధనమిచ్చెను
3 వారు + ఏలెంచిరి = వారేలెంచిరి

మొదటిపదములలోని ఉకారమునకు అచ్చుపరమగు
నపుడు సంధి నిత్యముగా వచ్చినది

సూ . ఉకారమున కచ్చుపరమగునప్పుడు సంధి నిత్యము.

గమనిక:—రాముఁడు ఈతఁడు. వారు వీరెంచిరి. ఇట్లు సౌలభ్యమునకొఱప్పుడు విడిగా వ్రాయుటకలదు. కాని రాముఁడు యీతఁడు. వారు యీరెంచిరి. ఈవిధముగా యడాగమముచేసి వ్రాయుట మిక్కిలితప్పు. కావున విద్యార్థులట్లు వ్రాయరాదు.

నన్నున్ + అనెను=నన్న నెను
నన్నున నెను

రామునికొఱకున్ + ఇచ్చెను=రామునికొఱ కిచ్చెను
రామునికొఱకునిచ్చెను

నాకున్ + ఆనందము=నాకానందము
నాకునానందము

నాయందున్ + ఆదరము=నాయందాదరము
నాయందునాదరము

ఇట్లు ప్రథమకాక మిగిలినవిభక్తులలోనున్న ఉకారమునకు సంధివైకల్పికము. సంధివచ్చునపుడు తుది నకారము లోపించును. కానిపక్షమున నకారమునకు మీదియచ్చు చేరును.

వచ్చుచున్ + వీగెను=వచ్చుచేగెను, వచ్చుచునేగెను.
వ్రాయుచున్ + ఆగిపోయెను=వ్రాయుచాగిపోయెను
వ్రాయుచు నాగిపోయెను

ఇందలి మొదటిపదములు చున్ ప్రత్యయాంతములు.

వీనినే శత్రర్థకములందురు. ఇక్కడనుగూడ సంధి వైకల్పికము.

సూ : పరిధమేతరవిభక్తి శతర్థక చువర్ణములందున్న ఉకారమునకు సంధి వైకల్పికముగా నగును.

గమనిక:—విభక్తులలో పరిధమావిభక్తిలోని ఉకారమునకు సంధి నిత్యమనియు, మిగిలిన విభక్తులలోని ఉకారమునకు సంధి వికల్పమనియు గ్రహింపవలెను.

దీర్ఘాక్షరములకు సంధిరాదని గ్రహింపవలెను.

ప్రశ్నలు :

1 బహుళమన నేమి ?

2 అకారసంధి యెక్కడ నిత్యము ? ఎక్కడరాదు ?

3 ఏమ్యాదులేవి ? వానికి సంధియెట్లు వచ్చును ?

4 క్రియాపదములయందెక్కడ సంధినిత్యము ?

5 ఉకారసంధి యెక్కడనిత్యము ? ఎటవైకల్పితము ?

అభ్యాసము :

ఈక్రిందిభాగములోనివి యేసంధులో వివరింపుము.

1 రాముఁ డరణ్యమునకుఁ దమ్మునితోడను సీతతోడనుబోయి యట పర్ణశాలయందుండెను. రావణుఁడచ్చట కపటియతివచ్చి సీతనపహరించెను.

2 ఏమ్యాదులను రెండిటి నుపయోగించియు, శతర్థక చువర్ణము నుపయోగించియు, నాలుగు వాక్యముల వ్రాయుము.

3 వీనిని కలిపి హేతువులను జెప్పము.

1 పటికిన్ + ఇషము

2 చేసితిరి + ఆనందము

3 నాకన్ + అత్యంతము

4 వస్తువుల + ఉత్పత్తి.

18 వ పా ర ము

త్రిక, గసడదవాదేశ సరళాదేశసంధులు

త్రి క స ం ధి

ఈపదములను గమనింపుము.

ఆ + తరుణము = అత్తరుణము

ఈ + తటి = ఇత్తటి

ఏ + భంగి = ఎబ్బంగి.

ఇందు మొదటివదములు ఆ, ఈ ఏలు సర్వనామములు వీనికి త్రికమని పేరు

వచ్చెదవా, చూడుమీ, వినవే ఇచ్చటి తుదినున్న ఆ, ఈ, ఏలు అవ్యయములు వీనికు త్రికమని పేరు

నూ ఆ ఈ, ఏ లనుసర్వనామములు త్రికమన బడును

త్రికముతర్వాత నున్నహల్లునకు ద్విత్వము గల్గుటను గమనింపుము

ఆ + త్తరుణము, ఈ + త్తటి ఏ + బ్భంగి

సూ త్రికముదీఁది యసంయుక్తహల్లునకు ద్విత్వము బహుళముగా నగును.

గమనిక:—త్రికము తర్వాత సంయుక్తహల్లున్న చో నది ద్విత్వమును బొందదని గ్రహింపవలెను.

అ+వ్యాజ్యము. ఇటవకారమునకు ద్విత్వము రాదు. ద్విత్వమువచ్చిహల్లునకుఁబూర్వమున్న త్రికమునకుఁహ్రస్వము వచ్చినది.

సూ : ద్విసంయుక్తంబగు హల్లుపరమగుచో నాచ్చికదీర్ఘమునకు హ్రస్వమగును.

1 అ త్తరుణము 2 ఇ త్తతి 3 ఎబ్బంగి

ఈపదములను జదువుము.

1 అ+శారద 2 ఈ+మడ్డజము 3 వి+సా యము 4 అ+హరి 5 ఈ+రాజు.

ఇక్కడ నీత్రికసంధిరాదు.

శ, మ, స, హా, రలు పరముగా నున్నపుడు ఈ త్రిక సంధికిఁ బ్రసక్తి లేదు.

ఊష్మములు లేపముతప్పఁ దక్కిన యసంయుక్త హల్లుల స్థలములలోనే యీసంధివచ్చుటను గ్రహింపవలెను.

గ స డ ద వా దేశము

ఈపదములను జదువుము.

వాఁడు+కనియె=వాఁడుగనియె వాఁడుకనియె

ఈలేఁడు+చెప్పెను=ఈలేఁడుసెప్పెనో,-ఈలేఁడుచెప్పెడు

వీఁడు + టక్కరి = వీఁడుడక్కరి, వీఁడుటక్కరి
వారు + తలఁచిరి = వారుదలఁచిరి, వారుతలఁచిరి
చిలుకలు + పలికెను = చిలుకలువలికెను, చిలుకలు పలికెను.

పైవానిలో మొదటిపదములు ప్రథమావిభక్తులు. ప్రథమతర్వాత వచ్చినవి పరుషములు. ఈపరుషములు ఏవిధముగా మారినవో గమనింపుము.

క=గ; చ=స; ట=డ, త=ద; ప=వ.

నూ : ప్రథమమీఁదిపరుషములకు గసడదవలు బహుళముగా నగును.

వీనిని గమనింపుము.

రారు + కదా = రారుగదా; రారుకదా.
వత్తురు + పోదురు = వత్తురువోదురు. వత్తురుపోదురు.

ఈపదములు కళలగుక్రియాపదములు. దీనిమీఁది పరుషములుగూడ గ, స, డ, ద, వలయినవి.

నూ : ఈకార్యము కళలగు క్రియాపదములమీఁదను గనఁబడును.

వీనిని జూడుము.

1 వాఁడు + కంసారి = వాఁడుకంసారి
2 ఈతఁడు + చక్రిపాణి = ఈతఁడు చక్రిపాణి

3 అది + టంకృతి = అదిటంకృతి

4 ఇది + తపము = ఇదితపము

5 ఇతఁడు + పండితుఁడు = ఇతఁడుపండితుఁడు.

ఇచ్చట మొదటిపదములన్నియును తెనుఁగుపదములు, తర్వాతిపదములన్నియు సంస్కృతపదములు. ఇట్టిచోట గసడదవాదేశము రాదు.

నూ తెలుఁగుపదలముమీఁది సాంస్కృతిక పరుషములకు గసడదవాదేశము రాదు.

వీనిని జదువుము.

1 కూర + కాయ = కూరగాయలు

2 కాలు + చేయి = కాలుసేతులు

3 టక్కు + టెక్కు = టక్కుడెక్కులు

4 తల్లి + తండ్రి = తల్లిదండ్రులు

5 ఊరు + వల్లె = ఊరువల్లెలు.

ఇవన్నియు ద్వంద్వసమాసములు ఇచ్చట నీయాదేము నిత్యము.

నూ . ద్వంద్వంబునం బదంపుపయి పరుషములకు గసడదవలగును.

గమనిక.—ఇట్లనేకవిధములుగానుండుటచే నీయాదేశము బహుళమని గ్రహింపవలెను.

విపరీతార్థము స్ఫురించునవుడీసంధిని జేయరాదు.

సరళాదేశసంధి

వీనిని జదువుము

1 రానిమని + కొలిచితిని = రామనిగొలిచితిని

2 చూచెను + చుట్టమున = చూచెనుజుట్టమును

3 చేసెను + టక్కులు = చేసెనుడక్కులు

4 వ్యాపించెను + తమము = వ్యాపించెను దమము.

5 చదువును + పారము = చదువునుబారము

ఇందు మొదటిపదములన్నియు దుఃతప్రకృతికములు. తర్వాతిపదము మొదటనున్నవి పరుషములు. వీనికి గ్రమముగా గజడదబలు (సరళములు) వచ్చును.

సూ : దుఃతప-కృతికములిఁదు పరుషములు సరళము లగును, ఇటగొలిచితిని; జూచెను; డక్కులు; దమము బారము

ఇవిశేషములందు సహజమయినవికావు క, చ, ట, త, ప, లను గ్రమముగా వచ్చినవి. కావుననివి ఆదేశసరళములు.

ఇందలి మార్పును గమనింపుము.

1 రాముఁగొల్చితిని
రాముంగొల్చితిని
రాముగ్గొల్చితిని
రామునిగొల్చితిని

2 చుట్టముఁజూచెను
చుట్టముం జూచెను
చుట్టము స్జూచెను
చుట్టమును జూచెను.

ఆదేశసరళమునకు ముందున్న ద్రుతము అరసున్న గను నిండుసున్నగను, సంశ్లేషముగను మారుటయు నొక ప్పుడు మారకుండుటయు గమనింపుము.

సూ : ఆదేస సరళమునకు ముందున్న దృతమునకు బించు సంశ్లేషలు విభాషనగును.

సంశ్లేషమనఁగాఁ బైహల్లుతో దృతము కలియుట యని గ్రహింపుము.

పైవానిలో దృతము మారనిరూపము స్వత్వ రూపము. దృతముమారక ద్రుతముగానేయుండుట.

విద్యార్థులు వచనరచనచేయునపుడీ స్వత్వరూపమును వాడుటయే వారిరచనకు సొంపుగల్గించును.

మతియు బాలురు సరళాదేశము చేయవలసినచోట గసడదవాదేశము, గసడదవాదేశముచేయుచోట సరళా దేశముచేయుచుఁ బొరపడుచుందురు. కావున నీవిషయమును శ్రద్ధతో గమనింపవలెను. బృహమావిభక్తిమీద గసడద వలును; దృతప్రకృతికముమీద సరళములని గుర్తించుకొన వలెను.

ప్రశ్నలు :

1 త్రికసంధికి నిషేధమెక్కడ ?

2 గసడదవాదేశము బహుళమనుటను నిరూపింపుము.

3 ఎక్కడ పరుషములు సరళములగును ?

అభ్యాసము :

ఈక్రిందిభాగమునందలి త్రిక, గసడదవాదేశ, సరళాదేశముల సంధులను విభజించి చూపుము.

1 మృగము మేతకఁబోయి తావుసేరమికిఁ గదువగఁజెను.

2 అప్పుడు చిత్రాంగుడు హిరణ్యకునిజూచి యిట్లనియె.

3 ఇత్తఱి నీవింతయాలస్యము నేలసేసితివి ?

4 పైసంధుల నుపయోగించి యీఱువాక్యములనుఁ బ్రాయుము.

19 వ పాఠము

కర్త్రర్థక కర్మార్థక ప్రయోగములు

రాముఁడు రావణుని జంపెను

రాముఁడు వెడలెను.

ఈవాక్యములందలి క్రియలనుబట్టి ఎవడు అని ప్రశ్నింపుము. రెంటికిని రాముఁడు అనియే 'జవాబు' వచ్చును కనుక రెండువాక్యములందును రాముఁడు కర్త.

రెండువాక్యములందలి క్రియలఁబట్టి 'ఎవరిని' అని ప్రశ్నింపుము. మొదటిదానియందు 'రావణుని' అని ప్రత్యుత్తరమువచ్చును. కనుక 'రావణుని' అనునదికర్మ. రెండవ వాక్యమున 'నెవరిని' అని ప్రశ్నించుట పొసగదు. ఆక్రియకుఁ గర్మయుండఁదు. కాఁబట్టి యది అకర్మక వాక్యము. మొదటిది సకర్మకవాక్యము.

నూ : క్రియనుబట్టి 'ఎవరిని' అని ప్రశ్నింప ననువైన క్రియ సకర్మకము.

నూ . అట్లనువుకానిక్రియ అకర్మకము.

గమనిక:—క్రియనుబట్టి వాక్యముల కర్మకవాక్యములు సకర్మకవాక్యములునని రెండువిధములు.

అర్జునుఁడు మత్స్యయంత్రమును గొట్టెను.
రాజులందఱు వరువెత్తిరి.

కొట్టెను అనుక్రియ కాశ్రయుఁడు అర్జునుఁడు వరువెత్తిరి అనుక్రియకాశ్రయులు రాజులు.

నూ : క్రియకాశ్రయమైన వానిదెల్పుపదముకర్త. కొట్టెను అనుక్రియఫలము దెబ్బదానికి ఆశ్రయము మత్స్యయంత్రము.

నూ : క్రియాఫలాశ్రయముకర్మ పారిపోయిరి యనుదానికి ఫలాశ్రయముండదుగనుక నది యకర్మకము. కాని యీరెండువాక్యములందును గ్రియలు కర్తనేచెప్పుచున్నవి.

సూ . ఈక్రియకర్తనుజెప్పువాక్యములు కర్తృకర్మక ప్రయోగములు వీనికి కర్తరిప్రయోగములనియుఁ బేరు

రాముడు వాలిని జయించెను

ఇది కర్తరిప్రయోగము దీనియందు పదములుఁ గమనింపుము.

రాముడు	కర్త	ప్రథమావిభక్తిలోనున్నది
వాలిని	కర్మ	ద్వితీయావిభక్తిలోనున్నది
జయించెను	క్రియ	సామాన్య సమాపకక్రియ

ప్రతికర్తరి ప్రయోగమునందును నీలక్షణమే యుండునని గ్రహింపుము

సూ కర్తరిప్రయోగమున కర్తప్రథమావిభక్తిలోను కర్మద్వితీయావిభక్తిలోను క్రియసామాన్యసమాపకక్రియగాను నుండును

రామునిచే వాలి జయింపఁబడెను

ఇట క్రియనుబట్టి 'ఎవడు?' అని ప్రశ్నింపుము కర్మయగువాలి యిటక్రియచేఁ జెప్పఁబడెను

సూ : క్రియచే కర్మచెప్పఁబడినవాక్యము కర్మణిప్రయోగము కర్మణి ప్రయోగమందలిమాటల రూపమును గుర్తింపుము

రామునిచే	కర్త	తృతీయావిభక్తిలోనున్నది
వాలి	కర్మ	ప్రథమావిభక్తిలోనున్నది

జయింపఁబడెను క్రియ పదుధాతువు అనుబంధముగఁ జేర్పఁబడెను.

సూ : కర్మణిప్రయోగమున కర్త తృతీయావిభక్తియందును కర్మ ప్రథమా విభక్తియందును నుండి క్రియకు 'పడు' అనుబంధముగఁ జేరును.

సూచన : ఇంగ్లీషునందలి Active voice కర్తరిప్రయోగమునకును Passive voice కర్మణిప్రయోగమునకును సరిపడును.

గమనిక:—ఈప్రయోగము (కర్మణిప్రయోగము) తెలుఁగునఁడఱుచు ప్రయోగింపఁబడదు.

రామునిచేఁగొట్టబడిన రావణుఁడనుటకంటె రాముఁడు కొట్టిన రావణుఁడనుట తెనుఁగున కనువైయుండును. నాచేఁ జూడఁబడెననుటకంటె నేనుచూచితిననుటయే బాగుండును.

ప్రశ్నలు :

1 సకర్మకక్రియలు, అకర్మకక్రియలు అనువానిని వివరింపుము.

2 కర్త, కర్మ, వీనిని గుఱుతెట్లు?

3 కర్త, కర్మ వీనిలక్షణములేవి?

4 కర్తర్థక ప్రయోగమనఁగా నేమి?

5 కర్మణిప్రయోగమునఁ గర్త, కర్మ, క్రియ, వాని స్వరూపమును వర్ణింపుము.

అభ్యాసము :

ఇవి యేప్రయోగములోఁ దెలిసి యితరప్రయోగములోనికి మార్చుము

1 అర్జునఁడు తపముచేసెను

2 అతఁడు శివునితో యుద్ధముచేసి యస్త్రము సంపాదించెను

3 నీవు పారమును చదివితివికాన గురువుచే శ్లఘింపఁబడితివి

4 భారతీయులచే స్వాతంత్ర్యము సంపాదింపఁబడెను కాని వారు సుఖమును బడయలేదు

5 మనము కార్యమును జేయుదుముకాని ఫలమును మనచే నాశింపఁబడఁకూడదు.

6 దైవమును మనముభక్తితో పూజించిన రక్షింపబడుదుము

20 వ పా ఠ ము

నామవాచకములు-క్రియలు-వీనిశబ్దలక్షణము

శబ్దలక్షణమనఁగా శబ్దముల విశేషములు వానిఁదెల్పుట శబ్దలక్షణముఁ జెప్పుటయందురు.

వాక్యమునందలి పదితపదమును నేవోకొన్ని విశేషములు కలిగియుఁడును నామవాచకముల విశేషములను క్రియలవిశేషములను నిందుఁ దెలిసికొందము

నామవాచకముల విశేషమును దెల్పుట నామవాచక శబ్దలక్షణము. నామవాచకములఁ గూర్చి 6, 7 పాఠముల లోఁ చదివియున్నారు.

ఇది చదువుఁడు.

రాముఁడు రాజ్యమును సీతతోఁగూడి పాలించెను.

ఇందు నామవాచకములు మూడున్నవి. వీని విశేషములఁ దెల్పుము.

రాముఁడు- సంజ్ఞానామవాచకము, మహద్వాచకము ఏకవచనము, ప్రథమావిభక్తి కళ, పాలించెను.

అనుక్రియకర్తకు కర్త.

రాజ్యమును- జాతినామవాచకము అమహద్వాచకము, ఏకవచనము, ద్వితీయావిభక్తి దుత పరిక్రుతికము, పాలించెను. అనుక్రియకు గర్మ.

సీతతో- సంజ్ఞానామవాచకము. మహతీవాచకము ఏకవచనము, తృతీయావిభక్తి ద్రుతప్ర కృతికముకూడి యను నసమాపకక్రియ తో నన్వయము.

సూ నామవాచకమునకు శబ్దలక్షణము చెప్పుట కీదిగువ సంగతులు చెప్పవలెను.

1 ఏభాషాభాగము?

2 అందులో నేవిధము?

3 ఏవాచకము?

4 ఏవచనము?

5 ఏవిభక్తి?

6 ఏప్రుతాంతమా? కళయా?

7 ఏకారకము?

8 దేనితో నన్వయించును?

గమనిక —ఈవిధముగనే సర్వనామములకును విశేషణములకునుకూడ చెప్పవచ్చును

క్రియల శబ్దలక్షణము

నామవాచకములకువలెనే క్రియలకును శబ్దలక్షణము చెప్పవలసియున్నది వీనిస్వభావము వేఱగుటచే వీనికి వేఱు విధముగా శబ్దలక్షణము చెప్పవలయును. సమాపకాసమాపక క్రియలగూర్చి 11-12 పాఠములయందు మీరు చదివియున్నారు

చదివెను అనుక్రియకు శబ్దలక్షణమేమి?

అది క్రియ

1 క్రియ 2 సకర్మకము 3 సమాపకము 4 భూతార్థకము 5 భూతకాలము 6 ప్రథమపురుష

ఏకవచనము, 8 ద్యోతపక్రియకము, 9 దీనికిగర్త 'వాఁడు,' 10 కర్మ 'పారములను,' 11 వాఁడు అనుకర్తతోను పారములను కర్మతోను నన్వయించును.

సూ : క్రియలకు సకర్మకమైనచోఁ బదునొకండు విషయముల శబ్దలక్షణముగాఁ జెప్పనగును.

1 ఏభాషాభాగము ?

2 సకర్మకమా ? అకర్మకమా ?

3 సమాపకమా ? అసమాపకమా ?

---

4 ఏఅర్థకము ?

5 ఏపురుషము ?

6 ఏకాలము ?

7 ఏవచనము ?

8 ద్యోతపక్రియకమా ? కళయా ?

9 కర్త యెవరు ?

10 కర్మయేది ?

11 దేనితో నన్వయించును ?

సూర్యుఁడు పరికాశించెను.

ఇట క్రియ అకర్మకము, కనుక క్రియాపరిజ్ఞానములో 10 వది కర్మయేదియను ప్రశ్నయవసరముండదు. తక్కిన పదియుఁ జెప్పవలెను.

వాఁడు పాఠములను జదివి నిద్రించెను.

ఇట నసమాపక్రియ 'చదివి' అనుదానిశబ్దలక్షణము గమనింపుము. దీనికిఁగాలము, పురుషము, వచనమునుండదు గదా! తక్కిన 8 విధములఁ జెప్పవలయును

1 క్రియ	5 కళ
2 సకర్మకము	6 'వాఁడు' కర్త
3 అసమాపకము	7 'పాఠములను' కర్మ
4 క్త్వార్థకము	8 వాఁడనుకర్తతోను పాఠములను కర్మతోను నన్వయము.

ఇట్లే యన్నియసమాపక క్రియలకును జెప్పవచ్చును. అతఁడు నవ్వుచు నిట్లనెను.

ఇట నవ్వుచు ననునది అకర్మకాసమాపకము కాబట్టి పై యేడవప్రశ్నయనవసరము తక్కినయేడునుజెప్పవలయును

1 క్రియ	5 ద్రుతవికృతికము
2 అకర్మకము	6 'వాఁడు' కర్త
3 శత్రర్థకము	7 'వాఁడు' అనుకర్తతో నన్వయము.

పైవిధముగా సమాపకాసమాపక్రియలకు శబ్దలక్షణము చెప్పవలెను!

ప్రశ్నలు:

1 శబ్దలక్షణమనఁగా నేమి?

2 నామవాచకమునకు శబ్దలక్షణము చెప్పుటకు నే విషయములఁ దెలువవలెను?

3 క్రియలకుఁ జెప్పవలసిన విషయములేవి ?
4 సమాపకములకేవి చెప్పనక్కరలేదు? ఎందుచేత ?
5 అకర్మకములకు పదవలసిన వెన్ని? అదియేది?

అ భ్యా స ము :

ఈక్రిందివానిలోని నామవాచకములకును క్రియలకును శబ్దలక్షణము వ్రాయుము

1 రాముఁడడవికిఁబోయి రావణుని బంధువులతో సహితము పరిమార్చి సీతను పరిగ్రహింప నంగీకరించుమని తమ్ముఁడగు బిభీషణుఁడు హితోపదేశము చేసినను వినక యుద్ధమునకు వచ్చి మరణించెను.

21 వ పా ఠ ము

అలంకారములు

శబ్దాలంకారములు – అనుప్రాసము

రసవంతములగు నర్థములను బోధించు మంచి శబ్దములను సమకూర్చి మహాకవులు చక్కని కావ్యములను రచించుదురు. ఆ కావ్యములు గద్యమయములుగను, పద్యమయములుగను ఉభయరూపముగను నుండును. కావ్యలక్ష్మికి నందము సమకూర్చునవి యలంకారములు. ఈసౌందర్యము శబ్దమువలనను, అర్థములవలనను గల్గును. కావున నలంకారములు రెండు విధములు. 1 శబ్దాలంకారములు, 2 అర్థాలంకారములు.

వాక్యములందలి శబ్దములను విన్నంతమాత్రమునకే శ్రోతలమనస్సుల కాహ్లాదమునుగల్పించి రచనకు శోభాతిశ

యమునుగల్పించుననుప్రాసాదులు శబ్దాలంకారములు అర్థము ప్రధానమై రసజ్ఞుల కానందమును గల్గించుచుఁ గావ్యశోభను జేకూర్చునవి ఉపమాదులగు నర్థాలంకారములు

ఛేకానుప్రాసము

దీనిని జదువుము

(శీ)కరకరణీయ దక్షసీనైపుణ్యములు ప్రకటకట కాధీశ్వరులన్న వివులవుల కాంఖరములు మెననుల్లసిల్లు

గీతలపైఁగల రెండుసియక్షరముల ఆవృత్తిని గమనింపుము

కర కర పుణ్యపుణ్య, కటకట పులవుల. ఇట్లు వ్యవధానములేక హల్లులజంటయొక్క ఆవృత్తి ఛేకానుప్రాస యనఁబడును ఇచ్చట హల్లులే ప్రధానముగాని వాని మీది యచ్చులుగూడ నొకటిగా నుండవలయునను నియమములేదు

నూ . రెండేసి హల్లులు ఎడతెగక మరలమరల వచ్చుట ఛేకానుప్రాసము

వృత్త్యనుప్రాసము

వీనిని జదువుము

అయ్యోడనయ్యించుబోఁడి మించిన యంచగములఁ బొంచిపొంచి యడలించుచు నందముగ మందమందగమనం

బులఁ బొందికగా నయ్యరాళకచ మరాళశ్లేష్టమును బట్టెను

ఇందు బిందుపూర్వకచవర్ణము ఎన్నియోసారు లావృత్తమయినది అట్లే బిందువుతో గూడిన దకారమును బెక్కుసారులావృత్తమయినది

ఇట్లు ఒకటి రెండు, మూఁడు, నాలుగువర్ణముల యొక్క వ్యవధానముతోఁగూడిన యావృత్తినివృత్యను ప్రాసమందురు ఇవి చాలసారులు తిరిగిరావచ్చును వీని ఆవృత్తి వ్యవధానముతోఁగూడియు నుండవచ్చును వ్యంజన యుగ్మముయొక్క ఆవృత్తి వ్యవధానమున్నచో వృత్యను ప్రాసము వ్యవధానములేనిచో ఛేకానుప్రాసము

సూ ఒకటి, రెండు మూఁడు మొదలగు నక్షరములు సంఖ్యానియమములేకుండఁ దిరిగి తిరిగివచ్చుట వృత్యనుప్రాసము

లాటానుప్రాసము

వీనిని జదువుము.

కమలాక్షు నర్చించు కరములు కరములు

శ్రీనాథువర్ణించు జిహ్వాజిహ్వా

ఇందు మొదటికరములను దానికి హస్తములనియు రెండవకరములను శబ్దమునకు సార్థకమగు హస్తములనియు నర్థము ఇట్టి తాత్పర్యభేదముకలిగి వచ్చినపదములే తిరిగి వచ్చుట లాటానుప్రాసము

సూ : తాత్పర్యభేదముచే వచ్చినపదములే మరలవచ్చుట లాటానుప్రాసము.

యమకము

దీనిని జదువుము.

క॥ ఓరా ! యోబన్నృపాలకు । మారామము మదనసమర మాధుర్యుఁడవై । ధీరాన్నసింహకూడితి మారామను దనసమరమాధుర్యుఁడవై.

ఇందు రెండునాల్గుపదములు సమానముగాని అర్థము మాత్రము వేఱు.

సూ : అర్థభేదముతోవచ్చిన శబ్దములే మరలవచ్చుట యమకము.

ప్రశ్నలు :

1 కవులు కావ్యము లెట్లు నిర్మింతురు ?

2 అలంకారముల ప్రయోజనమేమి ?

3 ఛేకాను ప్రాస మెట్టిది ?

4 వృత్త్యనుప్రాసమునఁ దిరిగివచ్చిన పదముల భేదమేమి ?

అభ్యాసము :

ఈక్రిందివి యేయలంకారములో తెలుపుము.

1 సుగుణాభిరాముఁడు రాముఁడు.

2 దేవదేవుని చింతించు దినము దినము.

3 విపక్షశిక్షణ దక్షుడగు క్షితీశుఁడు.

22 వ పా ఠ ము

అర్థాలంకారములు – ఉపమ

దీనిని జదువుము

రామునికీర్తి వెన్నెలవలెఁ జెల్లనై లోకమున వ్యాపించియున్నది

ఇందు రామునికీర్తి వెన్నెలతోఁ బోల్పఁబడినది ప్రస్తుతము వర్ణింపఁదగినది రామునికీర్తి ఇది ఉపమేయము పోల్పఁదగినది వెన్నెల ఉపమానము మనము వర్ణించువస్తువు దేనితోఁ బోల్చుచున్నామో అది యుపమానము. ఉపమానోపమేయములకు సమానధర్మము తెలుపు లోకమున వ్యాపించియుండుట ఉపమానోపమేయముల రెంటియందు నున్నధర్మము.

పోలిక ను దెలియఁజేయుపదము వలె ఇది వాచకము ఇట్టివే భాతి భంగి రీతి, పగిది, తుల్యము, నిభము, మొద లగునవి

కావున నిది ఉపమాలంకారము

సూ : ఉపమానోపమేయములకు మనోహరమయిన సామ్య ము చెప్పఁబడెనేని యది ఉపమ

ఇందు నాల్గువిషయలు నుండవలయును

1 ఉపమేయము, 2 ఉపమావము, 3 సమానధర్మము 4 వాచకము ఇవి నాల్గును ప్రతిపాదింపఁబడిన-చో పూర్ణోపమ వీనిలో నొకటిగాని రెండుగాని, మూఁడుగాని లోపించిన-చో లుప్తోపమ యనఁబడును

దీనినిజూపును.

వానిముఖము చంద్రసుందరమైయున్నది ఇందు ముఖము ఉపమేయము. చందుఁడు ఉపమానము. సౌందర్యము సమానధర్మము, ఇట వాచకములేదుకావున నిది వాచకలుప్త. దీనిని గమనింపుము.

పద్మముఖుఁడు.

పద్మ ముపమానము, ముఖ ముపమేయము. వాచకము ధర్మములేదుగావున నిది వాచకధర్మలుప్త.
దీనిని జనుపుము.

ఆతఁడు చంద్రునివలె నుండెను.

ఇట ఉపమేయము, అతఁడు చంద్రుఁడు ఉపమానము. వలెవాచకము సమానధర్మములోపించినదిగావున ధర్మలుప్త.

ప్ర శ్న లు :

1 ఉపమాలంకార మనఁనేమి?

2 ఏది పూర్ణోపమ?

3 ఒక లుప్తోపమను దెల్పును.

అ భ్యా స ము :

ఇవి యెట్టియుపమలో నిరూపింపుము

1. ఆతనిముఖము చంద్రునివలె నాహ్లాదకరముగానున్నది.

2 ఇందుముఖ, ఆమె.

3 సంగ్రామమున సీతఁడు రాఘవునంతటివాఁడు.

4. రాముఁడు మేరుధీరుఁడు.

23 వ పాఠము

రూపకము – ఉత్ప్రేక్ష.

రూపకము.

ఈక్రిందివానిని చదువుము.

ముఖమును పద్మమునుగాంచి, ఆశ్రితమరాళములానందించుచున్నవి.

ఇట ఉపమేయమయిన ముఖమందు పద్మ ధర్మమారోపింపఁ బడినది ఆశ్రితులయందు మరాళత్వ మారోపింప బడినది.

ఉపమేయమం దుపమానధర్మము నారోపించుట రూపకము. (సమానధర్మమునుబట్టి యుపమేయము నుపమాన ము నొకటిగాఁ జెప్పుట)

సూ : ఉపమేయమం దుపమానధర్మారోపము రూపకము.

ఉత్ప్రేక్ష.

వీనిని చదువుము.

చీకట్లను చకోరాకాంగనల విరహాగ్ని ధూమముగా భావించుచున్నాను.

చీఁకటియందలి నలుపు, కన్నులు కనపడకుండఁ జేయుట మొదలగు ధర్మములు పొగకుఁగూడఁ గలవుకావున నాధర్మసంబంధముచేత చీకటి చకోరా కీవిరహాగ్నిధూమముగా భావింపఁ బడుచున్నది. (ఇది వస్తూత్ప్రేక్ష)

నూ ఉపమానక్రియాసంబంధ ముపమేయమందుఁ గన్పట్టు టచే నుపమేయము నుపమానముగా నూహించుట యుత్ప్రేక్ష.

దీనిని జదువుము.

1 ఓలలనాఁ నీమృదుపదములు కటికినేలమీఁద మోపుటవలన నెట్టుపడినవని నేనూహించెదను శ్రీపాదమునకు సహజధర్మమయిన ఎఱుపుభూమిమీఁదమోపుటచే వచ్చినట్లు భావింపబడినది.

2 ఇట్లు ఒకదానికి హేతువుకాని దానిని హేతువుగా జెప్పుట హేతూత్ప్రేక్ష

దీనిని జదువుము

పద్మము నీచరణములతో నైక్యము పొందుటకోయన నీటిలోఁ దపమాచరించుచున్నది.

ఇట పద్మము నీటిలోనుండి తపముచేయుటకు బరనైక్యము ఫలముగాకపోయిననుఫలముగాఁ జెప్పఁబడినది. ఫలముకాని దానిని ఫలముగా జెప్పుట ఫలోత్ప్రేక్ష

ప్ర శ్న లు

1 రూపకమనఁ జేమి?

2 ఉత్ప్రేక్ష యనఁ జేమి?

3 ఉత్ప్రేక్ష యెన్నివిధములు?

అ భ్యా స ము :

1 ఈక్రిందిని యేయలంకారములు?

నాఁటివెన్నెల కల్యాణమహోత్సవదర్శనసంజాతమగు జనుల యానందక్షీరసాగర మో యనునట్లుండెను.

2 ఓరాజా! నీకీర్తినిజూచి, పరుగెత్తెనో యన చంద్రుడ స్తమించెను.

3 ఈ మ హా రా జు పు ర ము ల ను దహించిన యీశ్వరుఁడే.

4 అలలన ముఖచంద్రునిచే నేత్రానందము కలుగఁగా జంద్రునితో నేమివని?

24 వ పా ర ము

వర్ణ-పద-దోషములు

వ్యాకరణమునఁగు పదాదిని స్వతస్సిద్ధమగు 'యకారముండదు. ఇది తెలియక విద్యార్థులు యకారమును బదముమొదలఁ దఱచుపయోగింతురు. ఇట్టి దోషములనేకములు చేయుచుఁ దమకుఁ గావలసిన గుణములను బోగొట్టికొని విద్యార్థులు చెడిపోవుచున్నారు. ఈదోషప్రకరణమందలి తప్పు పద్ధతులఁ జక్కఁగా గమనించి వానినిఁబరిహరించిన వో విద్యార్థులకుఁ జాలలాభము కలుగును.

తప్పు	ఒప్పు
యవుడు	అపుడు

యెవఁడు	ఎవఁడు
యొకఁడు	ఒకఁడు

మొదలగునవి యూహ్యములు.

ఇట్లే వు, వూ, వొ వోలుకూడ నుండవు.

తప్పు	ఒప్పు
వూరు	ఊరు
వుత్తది	ఉత్తది
వొకటి	ఒకటి
వోడెను	ఓడెను.

మొదలగునవి యూహింపవు.

వంశీ మొదట సున్న వ్రాయరాదు.

అతఁడు చేసినదానిజూచి యత
ండు పల్కినది.

ఇట్లు వ్రాయుట తప్పు.

తండు పల్కిన యనవలెను.

లేక 'తం

డు పల్కిన' అని వ్రాయవలయును.

కొందఱు ఋకారమును ఉకారమునుగూడ హల్లులపై నుంతురు అది దోషము.

తప్పు	ఒప్పు
కృష్ణుఁడు	కృష్ణుఁడ
గృహము	గ్రహము

కొందఱు రేఫము నుకారము నీయవలసిన చోట ఋకారమును వ్రాయుదురు.

క్రూరుఁడు	క్రూరుఁడు
శత్రృవు	శత్రువు

ఇట్లే ఋకారమునకు రేఫము నుకారమునిత్తురు.

క్రుష్ణుఁడు	కృష్ణుఁడు
క్రుప	కృప

ఐకారము శావత్తుగాను శావత్తు నైకారముగాను వ్రాయుదురు.

కైదువు	కైదువు
పైత్రనము	పైత్తనము
పైరు	పైరు

బకారమునకు తలకట్టు నిత్తురు.

అభల	అబల
భలము	బలము

భకారమునకుఁ దలకట్టీయకపోవుటయుఁ గలదు

భయము	భయము
నభము	నభము

వత్తులు విపర్యాసముగా నిత్తురు.

భలము	బలము
అవలభించు	అవలంబించు
సబ	సభ

స్పట్టము	స్పష్టము
సుష్టు	సుష్ఠు

ఇట్లే శసలకు వివర్యాసము తటుపుగానుండును.

శెలవు	సెలవు
సిఖ	శిఖ
శిగ	సిగ
వ్రాశిన	వ్రాసిన

రేఫద్విత్వము తెలుఁగున శకటరేఫకే కలుగును.

కర్ర	కట్ట
గుర్రము	గుఱ్ఱము
మర్రి	మఱ్ఱి

మఱియొక హల్లుతో శకటరేఫ కలియదు.

గుఱ్ఱు	గుర్రు
దూఱ్చెను	దూర్చెను

వత్తులు తాఱుమాఱు చేయఁబడు.

బాద	బాధ
భోద	బోధ
ప్రభువు	ప్రభువు

ఇట్లష్టదోషములఁ దటుపు చేయుచుండుదురు. విద్యార్థులు తగుశ్రద్ధవహించి యిట్టిదోషములఁ జేరనీయరాదు.

ఇక పదదోషములఁ గొన్నిటి వివరించెద.

ప్రార్థనార్థక్రియను వ్యతిరేకార్థముగ వ్రాయుదురు.

తప్పు	ఒప్పు
చేయమనెను	చేయుమనెను
చెప్పమనిరి	చెప్పుమనిరి
పిలవవయ్య	పిలువుమయ్య

ఆత్మనేపది 'కొను' బదులుగా 'క' వ్రాయుదురు.

వ్రాసుక	వ్రాసికొని
తీసుక	తీసికొని
పట్టుక	పట్టుకొని

ఔపవిభక్తములుకానివాని నట్లువ్రాయుదురు.

వాటితో	వానితో
వీటిని	వీనిని

ఔపవిభక్తికములను సరిగావ్రాయకపోవుట.

నేయిని	నేతిని
చేయిపై	చేతిపై
ఇల్లును	ఇంటిని
కాలుమోద	కాలిమోద

పకారాది పదముల నజాదిగావ్రాయుట.

ఒచ్చి	వచ్చి
ఎళ్లి	వెళ్లి

ఇంకను బలువిధములగు పదదోషము లీదిగువ నుపహరించెద

తప్పు	ఒప్పు
బాలుడివి	బాలునివి
తిట్టేఁడు	తిట్టెను
చేస్తాము	చేయును
కలం	కలము
ఉపాధ్యాయిని	ఉపాధ్యాయ ఉపాధ్యాయి
దేముఁడు	దేవుఁడు
పుస్తకము	పుస్తకము
దేశస్తులు	దేశస్థులు
ద్రౌపతి	ద్రౌపది
అంచేత	అందుచేత
పదకొండు	ఎదనొకండు
పన్నెండు	పండ్రెండు
పదమూఁడు	పదుమూఁడు
పద్ధానుగు	పదునాలుగు
పదిహేను	పదునైదు పదేను పదునేను

పదహారు	పదునాఱు
ఇరవై	ఇరువది
నూరు	నూఱు.

అ భ్యా స ము :

1 ఈక్రిందివానిలోఁ దప్పులనుదిద్ది తిరిగివ్రాయుఁడు.

యెవడినిచూసినాపుస్తకములను పాడుచేయకచూస్తూ ఉరకొనేవాడు ఎందుకొచ్చినదని వూరుకొన్నాను కాని భోదించో భాదించో లొంగతీస్తే తీట్టిపోతుంది

25 వ పా ర ము

వాక్యదోషములు

విద్యార్థులు వ్యాసములను వ్రాయునపుడు మిక్కిలి జాగరూకతగలిగియుండవలెను. నిర్దుష్టముగ వ్రాయ నల వఱచుకొనవలెను అందులకుఁ గొన్ని వాక్యదోషములను దెలిసికొందము

లింగవచన విరోధములు

లింగవిరోధము

రాముఁడువచ్చినది ఇట రాముఁడు పుంలింగము వచ్చినది స్త్రీలింగబోధకముగాని నపుంసకలింగబోధకము గాని యగును ఇది దుష్టము ఇట రాముఁడువచ్చెను అని యుండవలెను.

సూ క్రియ, కర్తయొక్క లింగవచనములను బొందును

రాముఁడువచ్చెను సీతవచ్చినది పద్మము విరాజిల్లి నది ఇట్లు వ్రాయఁదగును

వచనవిరోధము

పెద్దలు దీవించెను దీవించెను అనుక్రియ యేకవచన మునఁనున్నది కర్త బహువచనమునఁనున్నది కావున నిది దుష్టము

పెద్దలు దీవించిరి అనుటయొప్పు

నూ : కర్తయుఁ గ్రియయు నేకవచనమున నుండవలెను.

దీనిని గమనింపుము

నన్నయచే భారతము రచించెను

ఈప్రయోగము దుష్టము కర్త్రర్థకమునఁ గర్త ప్రథమావిభక్తిలోనుండదు కర్మార్థకమయినచో రచింపఁబడెను అని యుండవలెను కావున నన్నయచే భారతము రచింపఁబడెను అనికాని నన్నయ భారతమును రచించెను అనికాని యుండవలెను

దీనిని జదువుము

వాఁడు ధనవతి ఆమె విద్యావంతుఁడు, ఇందు విశేషణ విశేష్యములొకే లింగమందులేవు. కావున నిట్లున్నఁడును వ్రాయరాదు

వాడు ధనవంతుఁడు ఆమె విద్యావతి

నూ విశేషణ విశేష్యములొకే లింగమందుండవలెను.

ఈపదములను గమనింపుము.

నారాయణ విష్ణువులు, అగ్నివిష్ణు, ఇట రెండుపదము లకు నొకటే యర్థముగావునఁ దిరిగి మఱొక పదమునుజెప్పుట పునరుక్తి

నారాయణుఁడు. అగ్ని. ఇట్లన్నచోఁ జాలును.

దీనిని జూడుము.

అమహారాజు యశఃపరిశాపములు సూర్యచంద్రుల నిరాకరించుచున్నవి. ఇందుఁ గరిమముతప్పుట గమనింపఁ దగినది. యశఃపరిశాపములు - చంద్రసూర్యులు - అని క్రమము. ఇట్లు కరిమముతప్పుట గరిమభంగము.

దీనిని గమనింపుము

1 ఎండమావులలో నీరు శాగెను.

2 ఆతఁడు కుండేటికొమ్మును దెచ్చెను.

ఇవి అసంభవములగు వస్తువులు. వానిని నున్నట్లు చెప్పరాదు.

1 అగ్నితోఁ దడపుచున్నాఁడు.

2 నీటితో మంట చేయుచున్నాఁడు.

ఇట్టివి స్వభావవిరుద్ధములు. కావున నట్టిపరికృతి విరుద్ధములను బరిత్యజింపవలెను.

ఆమె సంయోగాశ్రువులు మహానదులవలెఁ గూలంక షముతై ప్రవహించెను. ఇట్లు లోకాతీతముగాఁ జెప్పరాదు.

అభ్యాసము :

దోషములను గమనించి దోషములను సవరింపుము

1 అగొడ్డాలికి నల్లుపు వుత్తులుకలను
2 బాలికలు పాఠశాలకు వెళ్ళినది.
3 నీవు ఎక్కడకు వచ్చితిని
4 ఈరోజులలో నగ్గినిపైన పుట్టుటలేదు
5 ఎవడు సంతుష్టుడో సుఖ

—:o:—